శ్రీ శారదాంబాయై నమః

దేశభాషలందు తెలుగు లెస్స

శ్రీ

ఆంధ్రసాహిత్యపరిషత్పత్రిక

ప్లవంగ - ఆశ్వయుజ కార్తికములు

సంపుటము 56 సంచిక 4

★

సంపాదకుడు

కాకరపర్తి కృష్ణశాస్త్రి.

శ్రీ శారదాంబాయై నమః

దేశ భాషలందు తెలుగు లెస్స

శ్రీ

ఆంధ్రసాహిత్యపరిషత్పత్రిక

ప్లవంగ - ఆశ్వయుజ కార్తికములు

సంపుటము 56 సంచిక 4

★

సంపాదకుడు

కవికంఠీరవ, కవిమూర్ధన్య, ప్రౌఢకవిచంద్ర, విద్వత్కవివర,
బ్రాహ్మీభూషణ కాకరపర్తి కృష్ణశాస్త్రి.

సంవత్సరమునకు చందా
రు 3/-

విడిప్రతి
0-60 పైసలు

ఆంధ్రసాహిత్యపరిషత్తు

ప్రతిష్ఠాపకులు :

ఆంధ్రభోజ, మహారాజ,

శ్రీ శ్రీ శ్రీ రావు వేంకటకుమార మహీపతి సూర్యారావు బహద్దరువారు సి. బి. ఇ., డి. లిట్, పిఠాపురము మహారాజావారు.

శ్రీ శ్రీ శ్రీ వేంకటగిరి మహారాజావారు.

శ్రీ శ్రీ శ్రీ బొబ్బిలి మహారాజావారు.

వ్యవస్థాపకులు :

శ్రీ జయంతి రామయ్యగారు

ఉద్ధారకులు :

శ్రీ రాజా వేంకటాద్రి అప్పారావు బహద్దరువారు, జమీందారు, ఉయ్యూరు.

ఆంధ్రసాహిత్య పరిషత్తు (రిజిష్టర్డు)

కాకినాడ

అధ్యక్షులు

విమర్శకాగ్రేసర ఐతిహాసికసమ్రాట్

శ్రీ బండారు తమ్మయ్యగారు

ప్రధానకార్యదర్శి, కోశాధికారి

అభినవభోజ

శ్రీ దంటు భాస్కరరావుగారు

సహాయకార్యదర్శి

కవిశిరోమణి, ఉభయభాషాప్రవీణ (A)

శ్రీ మువ్వూరి సూర్యనారాయణశాస్త్రిగారు

కార్యనిర్వాహక సభ్యులు

1. శ్రీ కోకా శివనాథశాస్త్రిగారు
2. బాలవ్యాస, శ్రీ వారణాసి సుబ్రహ్మణ్యశాస్త్రిగారు
3. భాషాప్రవీణ, వ్యాకరణ విద్యాప్రవీణ
   శ్రీ చిలుకూరి పాపయ్యశాస్త్రిగారు
4. కవిమార్గస్థ, ప్రౌఢకవిచంద్ర
   శ్రీ కాకరపర్తి కృష్ణశాస్త్రిగారు
5. శ్రీ కందూరి ఈశ్వరదత్తుగారు, బి. ఏ;
6. శ్రీ జయంతి బుచ్చిరామశర్మగారు
7. శ్రీ చిరువోలు కోటేశ్వరరావుగారు
8. శ్రీ దామెర రాజగోపాలరావుగారు, బి. ఏ;
9. శ్రీ వేదుల రామచంద్ర కీర్తిగారు, ఎమ్. ఏ; (ఆనర్సు)
10. సాహిత్యవిద్యాప్రవీణ, ఉభయభాషాప్రవీణ
    శ్రీ ఓలేటి వెంకట సుబ్బరాయశాస్త్రిగారు
11. శ్రీ కావలి శ్రీరామమూర్తిగారు, బి. ఏ., బి. ఎల్;
12. శ్రీ నరసింహదేవర కృష్ణశాస్త్రిగారు

విషయసూచిక

ప్లవంగ
సంపుటము ౫౬

ఆశ్వయుజ కార్తికములు
సంచిక ౪

శరదృతువు

(ఆశ్వయుజ కార్తికములు)

ఉ. భూసతికి న్దివంబునకు బొల్పెసగంగ శరత్సమాగమం
బాసకలప్రమోదకరమై విలసిల్లె మహర్షిమండలో
పాసితరాజహంసగతిభాసి ప్రసన్నసరస్వతీక మ
బ్జాసనశోభితం బగుచు నబ్జజయానముతో సమానమై.

ఉ. శారదరాత్రు లుజ్జ్వలలసత్తరతారకహారపంక్తులం
జారుతరంబు లయ్యె; వికసన్నవకైరవగంధబంధురో
దారసమీరసౌరభము దాల్చి సుధాంశువికీర్యమాణక
ర్పూరపరాగపాండురుచిపూరములం బరిపూరితంబులై.

(నన్నయ భట్టారకుడు)

చ. స్ఫురదరుణాంశురాగరుచిఁ బొంపిరివోయి నిరస్తనీరదా
వరణములై దళత్కమలవైభవజృంభణ ముల్లసిల్ల ను
ద్ధురతరహంససారసమధువ్రతనిస్వనముల్ సెలంగఁగాఁ
గరము వెలింగె వాసరముఖంబులు శారదవేళఁ జూడఁగన్.

శా. దానాంభఃపటలంబునం బృథుపయోధారావలిం దాల్చి గ
ర్జానిర్ఘోషము బృంహితచ్ఛలనఁ బ్రచ్ఛాదించి ప్రావృట్పయో
దానీకంబు శరద్భయంబున నిగూఢాకారతన్ డిగ్గ నాఁ
గా నొప్పారె మదోత్కటద్విరదసంఘంబుల్ వనాంతంబునన్.

(ఎఱ్ఱాప్రెగ్గడ)

శ్రీరామాయ నమః

నాస్తి - అస్తి

శ్రీ శిష్ట్లా బాలకోటీశ్వరరావు.

శ్లో. నైకాకీ నృపతే ర్యాతి దేవా స్సహచరం వినా
ప్రవిశంతిస్మ హా! పౌరా స్సరయూం భవతా సహ.

నేఁటి కైదుసంవత్సరములకుఁ బూర్వము కవిమూర్ధన్యుని లేఖిని నుండి వెలువడిన నాస్తి-అస్తి యనుగీర్వాణలఘుకృతిలోని దీశ్లోకరత్నము. నూటయెనిమిదిశ్లోకములలో లోకారాధ్యుఁ డగు శ్రీరామచంద్రుని మధురమనోహర వ్యంగ్యరీతిలో స్తవించి యద్వైతతత్త్వము విశదీకరించిన కాకరపర్తి కృష్ణశాస్త్రిగారి కవిమూర్ధన్య ప్రౌఢకవిచంద్ర కవికంఠీరవ బ్రాహ్మీభూషణాది బిరుదములు సార్థకములైనవి. ఈవ్యాసప్రారంభమున నుదహరింపఁబడిన శ్లోకము గమనింపుఁడు. రాచపీనుగు తోడు లేకుండ బోదనుసామెతను స్వీకరించి రాముఁడు సరయూజలప్రవేశ మొనరించి యాత్మహత్య గావించుకొన్నాఁడని చమత్కరించిరి అంతయు నైనపిదప విరక్తుఁడైన రఘురాముఁడు నతనివెంట రాజభక్తు లగునయోధ్యాపౌరులు సరయూనదిలో మునిఁగి పరమపదించిరి. ఈసత్యము నిట్లే వచించుటలో కవిత్వము లేదు. ప్రౌఢకవిచంద్రబిరుదలక్ష్మీ్మతుంగస్తనపులకితగాత్రు లగుటచే తెలుగు దేశమున సుప్రసిద్ధ మగు సామెతను జోడించి ప్రశస్తకవితాలోలుపు లగునాంధ్రవిద్వజ్జనులకు సంతోషము సంతృప్తి సంధించిరి. ఛందోబద్ధముగ విరచింపఁగలవారు పలువు రున్నారు. వారెల్లరును కవులే యని వాకొనుట ప్రబలసాహసమునకు నిర్దోషదృష్టాంత మగును! చమత్కృతిగర్భితముగ సలక్షణముగ కవనము జెప్పి మెప్పింపగల యాధునికప్రౌఢపండితకవివీరులలో శాస్త్రిగారు శిరోమణి యనుట కీశ్లోకము చాలును.

ఇందున్న శ్లోకము లన్నియు నిట్టివే! అసదృశకవితా వైభవముతో నమలినపాండితీశౌండీర్యముతో ప్రకాశించుచిరత్నరత్నములే!! గీర్వాణాంధ్రభాషలలో ననన్యసామాన్యప్రజ్ఞ నార్జించి చాటించిన కృష్ణశాస్త్రిగారి కూలంకషశేముషీ యీలఘుకృతిలో నపరిమితస్ఫూర్తి మంతమై భాసించుచున్న దని నే ననుట చంద్రజ్యోత్స్న ప్రకాశవంతము నాహ్లాదకరము నని పలుకుటయే యగును. ఈశ్లోకము నరయుఁడు.

> హే దేవ! మే దేహి పదం త్వదీయం
> యాచే న తే మాంసలచారుహస్తమ్
> దదౌ పదం యన్మునయే గృహీత్వాం
> హస్తోఽరిదారాన్ విధవాంశ్చకార.

దేవుఁడ వైనయో రామచంద్రా! నీ మాంసలచారుహస్తమును నేను యాచించుట లేదు. అది శాత్రవపత్నులను విధవలను గావించినది. నీపదమును నా కిమ్ము. అది యహల్యాశాపవిమోచనము జేసి ముని యగుగౌతమునియొక్క గృహస్థాశ్రమనిర్వహణమునకు దోహదించినది.

ఇంతనిర్భయముగ రాముని గోరఁగలవా రెంద రుందురు? ఈశ్లోకమునఁ దోఁచుచమత్కారము రసజ్ఞుల నలరింపదా ?! కవిమూర్ధన్యుని కలమునకు మొహమోటమే లేదు. రాముఁడైనను జగదభిరాముఁడైనను నిక్కవమును నిస్సంశయముగ వెల్లడించుటయే దాని లక్ష్యము. అది సంపూర్ణముగ నీకావ్యమునఁ బ్రతిఫలించుచున్నది. చదువరులను సభ్రమచకితులనుఁ జేయఁగలమహత్తరవక్రోక్తిసంపద విశ్వరూపముతో నిందుఁ బరిమళించినది. మొదటనలుబదియేఁడు శ్లోకములలో నిది లలితలలితముగ విస్తరించి పాఠకుల సమందానంద పరవశుల నొనరించును. మిగిలినశ్లోకము లాద్యంతము బ్రాహ్మీభూషణు లైనశాస్త్రిగారి వేదాంతవిద్యాపరిశ్రమను బాహిరించును.

రసవత్తమహాస్యచమత్కారములకునద్వయానందాద్వైతతత్త్వమహా ద్భాగ్యమునకు నీ నాస్తి-అస్తి పుట్టినిల్లు.

శ్లో. మందోదర్యా ఏకభుక్తం పథ్యం కల్పయసి ప్రభో!
విధాయ విధవాం రామ! కిము వైద్యో భవాన్ మహాన్?

ఆయుర్వేదవైద్యసార్వభౌము లగుకృష్ణశాస్త్రిగారికి రాముఁడు భిషగ్వరుఁడుగా గోచరించినాఁడు కాఁబోలు! రావణుని వధించి మందోదరి (అజీర్ణరోగిణి)ని విధవను జేసి దినమున కొకపూటమాత్రమే భుజించు నట్లు పథ్యము గల్పించినరామా! నీవు మహావైద్యుఁడ వనినారు. ఇందు ప్రతిఫలించుచున్న మధురహాస్యము సంస్కృతసాహిత్యమున కే యలం కారము. ఇట్టిదే మఱియొకశ్లోకము.

శ్లో. మార్దంగికో గాయకో వా భవాన్ ప్రాజ్ఞో; న చేత్త్వయా
కథం నిపాతితం రామ! లీలయా తాలసప్తకమ్?

శ్రీరాముఁడు ప్రాజ్ఞుఁ డగుమార్దంగికుఁడో గాయకుఁడో కాకుండిన తాలసప్తకయి నెట్లు పడఁగొట్టు ననుశంక శాస్త్రిగారిలో నుదయించినది. తాలసప్తక మనునప్పుడు ఝంపమున్నగు నేఁడు తాళములు, నేఁడు తాటిచెట్లు స్ఫురించి పఠితలను ముగ్ధుల నొనరించును. అంతేకాదు! వీరాధివీరుఁడు సత్యపరాక్రముఁడు నగురామచంద్రు నేమని పృచ్ఛించుచున్నారో చూడుఁడు.

శ్లో. స్త్రీ కాకో మర్కట శ్శైవో మహిజా భవతా హతాః
అహో! కోదండపాండిత్యశౌండీర్యము తావకం మహత్ !

స్త్రీని కాకమును మర్కటమును శైవుని వృక్షములను గూల్చిన రాముని కోదండపాండిత్యశౌండీర్యము మహాత్తరమే యనుటలో నుట్టి పడువ్యంగ్య మసదృశము, ననంతము!

ప్రాచీన సంస్కృతకావ్య నాటకములలో సునిశితము నగు హాస్యము మృగ్య మని పరిశోధకుల యభిప్రాయము. సుప్రసిద్ధు లగు కాళిదాసాదుల రచనలలో శృంగారాదిరసపోషణము గావింపఁబడినట్లు

హాస్యము సాక్షాత్కరింపదు.అందుల కనేక కారణము లుండవచ్చును. లంబోదరపరిహాసనము యోగానందపరిహాసనము మొదలగునవి వెకిలి హాస్యములో నిండి యసభ్యసంభాషణములతో జుగుప్సాకరము లాయె ననుటనిర్వివాదాంశము. నేటి శాస్త్రిగారి యీకృతి యాలోటుతేం బరిహరింపఁగల దనుట నిక్కువము.

శ్లో. పాకశాలా విశాలాబ్ధి స్సం త్యత్ర బడబానలః
నీరం విసారా లవణం పాచక స్సాయక స్తవ!

దక్షిణమహాసముద్రమే నీకు విశాల మగుపాకశాల. అక్కడ వంటజేయుటకు బడబానలము, నీరము, లవణము, చేపలునున్నవి. నీసాయకమే పాచకుఁడు.

సుధామధుర మైనకృష్ణశాస్త్రిగారిలేఖని శ్లేషాలంకారసారభము లనుగూడ వెదజల్లినది.

శ్లో. ఖరకిరణకులీనశేఖర స్త్వం ఖరనఖరాగ్రవిహంగ రాజమిత్రమ్
ఖరతరశరవాన్ న చిత్ర మేతత్ ఖరసుర వైరివిదారణైక కార్యమ్.

నీవు ఖరకిరణకులీన శేఖరుడవు. ఖరనఖరాగ్రవిహంగరాజు (జటాయువు)నకు స్నేహితుడవు. ఖరతరశరములు గలవాఁడవు.వైరి యగుఖరాసురుని విదారించినావు. చిత్రమేమియును లేదు. ఖర శబ్దమును గ్రహించి "మోచాఫలోదరసారాకరవాగ్రిమామధురి మాధారైకధారాధుర" ద్యోతమాన మగునట్లు శ్లోకమును రచించి వైదుష్యపరిపూర్ణుల నందించిన శాస్త్రిగారి చిత్రకవిత్వధోరణి శ్లాఘనీయము.

శ్లో. చతురాస్యోఽ తనుస్ఫూర్తి శ్శంకరః పురుషోత్తమః
భవాన్ కిం బహునా రామ! భవ త్యంబురుహాంబకః.

రాఘవుని చతురాస్యుఁ డని(చతురుఁ డని,బ్రహ్మ యని)యతను స్ఫూర్తి యని(మన్మథుఁడని, విలాసకలితుఁడని)శంకరుఁ డని (శివుఁ

డని,శుభదాయకుఁ డని)పురుషోత్తముఁ డని(హరి యని, నరోత్తముఁ డని)శ్లాఘించి తనియక యంబురుహాంబకుఁ డనినారు. అంబురుహాంబక శబ్దమున విరిసిననాలుగర్థములు (పద్మము తల్లియైనబ్రహ్మ, పద్మము బాణమైన మదనుఁడు;అంబురుహమనఁగా నగ్ని; యది నేత్రమైన శివుఁడు,పద్మము కన్నైనవిష్ణువు)నిస్సంకోచముగ నుపయోగించికొని తనప్రతిభను వ్యక్తీకరించిరి.ఆ యనితరసాధ్యప్రతిభ నిరాటంకము, నిరుపమానము ననుటకు మఱియొక చక్కనిదృష్టాంతము.

శ్లో. జ్యేష్ఠం త్వాం దయితం, వనం పితృవనంపుత్రం తు సింహాసనం
కైకేయీ కుటిలానయా; త్కపిస్వపో రక్షోనృప స్సంహృతౌ
సామ్రాజ్యే పరిషేచితౌ తదనుజౌ వక్ష్యామి కిం భో స్త్వయా
యాష్మాకీనకులక్రమాగతసదాచారః కి మీదృగ్విధః?

కైకేయి పతిని పితృవనమునకు జ్యేష్ఠుఁ డగురాముని వనమునకుఁ బంపి రాజ్యమును తనకొడుకున కిచ్చినది. రాముఁడు నాపద్ధతినే యవలంబించి జ్యేష్ఠు లగువాలిని రావణుని వధించి సుగ్రీవవిభీషణులకు సామ్రాజ్యదానముఁ జేసినాఁడు.రామగాథలో సంభవించిన యీరెండు సంఘటనలను చేకొని యాష్మాకీనకులక్రమాగతసదాచార మని యీమహామహుని వెటకారింప సాహసించిన శాస్త్రిగారి నేమనఁ గలము?

శ్లో. యస్యా దుర్ణయతో హత స్తవపితా కాంతారాచారీ భవాన్
తస్యా ఆత్మభవస్య మూర్ధ్ని నిహితంప్రాజ్యం తు రాజ్యం త్వయా
హిత్వా మాతర మంగనాం బత!సదాసేవాపరో లక్ష్మణః
కిం లబ్ధో౽హి శిలాహతామ్రమహిజో దాతా ఫల స్యారయే.

నీ తండ్రిచావునకు కారణమై ని న్నడవులకు గొంటినకైకను క్షమించి యామెకొడుకునకురాజ్యపాలనాధికారమును బ్రసాదించి, తల్లిని భార్యను వీడి నిరంతరము నీసేవచేయుటకు సంసిద్ధుఁ డయిన సౌమిత్రికే మొసఁగినావు?స్వప్రయోజనాపేక్షయే లేని యాతఁడు

సేవలనఁ బొందిన దే మున్నదిః అని ప్రశ్నించి యామ్రమహిజము శిలలతో గొట్టువానికే ఫల మిడునని చెప్పి లోకసహజప్రవృత్తిని చాటిన కవిమూర్ధన్యుని నైరంకుశ్యము కవిలోకమునకే గౌరవప్రదము.

ఇట్టి నైరాఘాటచారుధోరణిలో రాముని చేతలను విమర్శించి యదంతయు నాస్తి యని పర్యుదాసించి, గాఢాజ్ఞానాంధతామసము నుండి వెలువడితి నని వక్కాణించి

శ్లో. జాతో న;సీతోపయమో న;యానం
వనే న;దారాపహరణం న;సఖ్యం
సుగ్రీవరాజే న;సేతుబన్ధో
న వా, దశగ్రీవహృతి ర్న; భూమన్ !

అని నిర్ధరించిరి.నీవు పుట్టలేదు;సీతను పెండ్లాడలేదు;వనమునకుఁ జనలేదు;నీభార్య యపహరింపబడలేదు;సుగ్రీవునితో సఖ్యము సేయ లేదు;సేతువు నిర్మాణింపలేదు;దశగ్రీవుని వధింపలేదు;నీ వాదిమధ్యాంత రహితుఁడ వైనపరమాత్మ వని శాస్త్రిగారు ప్రవచించుటతో రామాయణము దబ్బఱ యైనది.వాల్మీకినుండి నేటివఱకు విశ్వసింపఁ బడుచున్న రామశబ్దము భూమశబ్దముగఁ బరిణమించినది!

శ్లో. త దేవ నిత్యం సత్యం య ద్వ్యత్యాప్త మచలం చ తత్
త దేక మద్వితీయం యత్ బ్రహ్మత్వ మసి రాఘవ!

ఏది సత్యమో యది నిత్యమైన దని, యేది పరిపూర్ణ మో యది యచల మని, యేది యద్వయమో యది యేక మని వాక్రుచ్చి యట్టిబ్రహ్మము నీ వని రాఘవుని మహోన్నత పదమున నిలిపినారు.

శ్లో. బ్రహ్మ సత్యం;జగ న్మిథ్యా నాస్త్య ప్యస్తీవ తజ్జగత్
అస్త్యపి బ్రహ్మ నాస్తీవభాసతే మాయయా సదా.

బ్రహ్మ సత్య మనియు,జగత్తు మిథ్య యనియుఁ దెలిపి,లేనిజగ మున్నదానివలె, నున్నబ్రహ్మము లేనిదానివలె భాసించుటకు మాయయే కారణ మని వెల్లడించి తమ వైదాంతికకృషి సమ్యా

క్ష్మామధ్యవంత మని నిరూపించిన కృష్ణశాస్త్రిగారు చమత్కృత్యభిలాషను విడువలేక-

శ్లో. ద్వావేకో రామకృష్ణా వి త్యూచు స్తే మహానినః పురా
రామో భవా; నహం కృష్ణో భవా నహ; మహం భవాన్.

అని నుడివిరి. రామకృష్ణులకు భేదము లేదని పురాతనమునులు వచించినారు. నీవు రాముఁడవు. నేను కృష్ణుఁడను. కనుక నీవే నేను, నేనే నీవు.

ఇవి యేదో యుబుసుపోకకుఁ బలికినపలుకులు కావు. ఎన్నో యనుభవములతో నలసి సొలసి, యెంతో జిజ్ఞాసతోఁ బరిశ్రమించి, పరమేశ్వరునితో మానసికముగ నేకీభవించి యాత్మజ్ఞానవేత్తలై సాధికారముగ ముముక్షువులకు పాయనించిన పసిఁడితునకలు. ఆఱు పదులవయస్సును స్థిరచిత్తముతో గీర్వాణాంధ్రవాణీచరణసరోరుహార్చనపరతంత్రులై వెచ్చించి వేరికిని లోఁగక యేరిని నొప్పింపక కవికంఠీరవులై పండితశిరోమణులై వేదాంతిచక్రవర్తులై ధన్యతములై యుభయభాషలలో నసంఖ్యాకసత్కృతులను విరచించి శారద కనర్ఘపదలను సమర్పించిన శాశరపర్తికృష్ణశాస్త్రిగారివంటి సుకృతులను వీలోకించినపిదప నెవ్వాఁడైనను "జయంతి తే సుకృతినో రససిద్ధాః కవీశ్వరాః" అని కొనియాడును. కొనియాడలేని కుసంస్కారుల దౌర్భాగ్యమును జక్కదిద్దుబాధ్యత కాలమునకేకాని మనకు లేదు!!

ఆంధ్రవాణీప్రశస్తి

శ్రీ విశ్వనాథకవిగారు

౧

ఓంకారస్వరజన్యమై ప్రథితవేదోక్తస్వధర్మక్రియా
హుంకారాశయధన్యమై, సుకవితా హోమాగ్నిశబ్దార్థధూ
మాంకూరోద్గత భావసౌరభముతో ద్యచ్చిత్కళామాన్యమై
శంకాపంకిలశూన్య మా తెనుఁగుబాసం గొల్తుఁ బత్తీరులన్.

౨

శ్రీనీహారధరాధరాగ్రరజతాద్రిస్వర్ణసింహాసనా
సీనుం, డర్ధసతీశుకై డమరునం జెన్నారు సృష్ట్యాదిమ
ధ్యానంబుంబలె దుష్టభీకరము నై, భక్తప్రమోదప్రదం
బై, నిత్యాద్భుత మైన మా సురుచిరార్యాంధ్రోక్తిఁ గీర్తించెదన్.

3

నలుమోముం దెలిదమ్ములన్ సుమధురామ్నాయస్వరస్వాదు మం
జులమాధ్వీరసధారలం గురియు సుశ్లోకప్రభావాఢ్య, ము
ద్దులపట్టిన్ నిజనాభిపద్మగృహమందు న్నిల్పి, సృష్టిస్థితుల్
దొలఁకం జేయుముకుందు మంత్రమహిమోక్తు ల్గల్గు మా తెల్గునన్.

౪

గీర్వాణాంధ్రమనోజ్ఞశబ్దమయమై, గీర్మాతృవీణాక్వణా
పూర్వశ్రావ్యలయస్వరానునయమై, పూర్వార్ష వేదాంతసూ
త్రోర్వీజాగమశాఖికాగత సుధర్మోదార గంధానిలా
ఖర్వోర్మీరయమై తెలుంగునుడి దిగ్దంతిశ్రవఃపేయ మౌ.

౫

మురళీమోహనరాగ కల్పలతికా మోదప్రసూనాళితోఁ
గరుణాపూర్ణకటాక్షవీక్షణకళా కల్యాణగౌరీశ్వరీ
దరహాసద్యుతిచంద్రికావితతితోఁ దారుణ్యతారళ్యతన్
సరితూఁగంగల సుందరాంధ్రకవితా సౌభాగ్య మగ్గించెదన్.

౬

చిరదారిద్ర్యమహాంధకారపటలీ చింతానిశాకష్ట ని
ష్ఠురదుస్స్వప్నదురంతదాస్యదశ గట్టుల్ ద్రెంచి, స్వాతంత్ర్యభా
స్కరరమ్యోదయ సామ్యశాంతికళికా సంపన్మహానందసుం
దరశోభాదశమై వెలుంగు తెలుఁగుం గావ్యంబు భావ్యం బిలన్ !

౭

చెంగల్వ, ల్తెలిదామర, ల్పొగడలుం, జేమంతులు, న్మొగ్గసం
పెంగ, ల్మల్లెలు, మొల్లలు, న్ననుగులాబీ, ల్పొన్నగన్నేరు గే
దంగు, ల్వావిలిసన్నజాజిగురివెంద, ల్ముద్దక్రొంబంతిపూల్
సింగారించిన మేలిచెండ్లుగ గుబాళించుం దెలుంగుంగృతుల్.

౮

పొంగుల్వాఱు వసంతసాంధ్యపవనోర్ముల్దాఁటుచుం గోర్కెలు
ప్పొంగంగా నెదురీఁత యీఁది, వలపుంబూబోటి యుల్లెల్లఁ గొ
ల్లంగొట్టం జని, తేనెపుప్పొడి సిరుల్కాఁ జేయు షట్పాదిబు
క్సంగీతస్వరమాధురిం జిలుకు మా శ్రవ్యాంధ్రకావ్యశ్రుతుల్.

౯

స్తుతిపాత్రప్రియమిత్త్రితన్ బ్రికుకపూఁదోఁట న్విహారించుచున్
ధృతి నిష్టార్థఫలావళి న్మెసవుచున్ శ్రీశారికాకీరదం
పతు లింపార నొనర్చు సుప్రణయభావస్ఫూర్తి సంభావనా
ప్రతతుల్ జ్ఞప్తికి వచ్చుచుండు మధురత్రైలింగభాషాకృతిన్.

౧౦

మధువీథిన్ సహకారసౌధమణిసీమన్ మాధవీమంటపం
బధిరోహించి, రసాలపల్లవకషాయం బాని, రాగైకసే
వధి యాకంఠవిపంచిఁ బంచమరుతిన్ వర్షించి. హర్షైకవా
ర్నిధి లోకావళిఁ దేల్చుకోకిలగతిన్ బ్రీణించు నాంధ్రీకృతుల్.

౧౧

విలస ద్వేదపురాణ పుణ్యభరతోర్వీసాహితీజీవధా
రల నూరించుచు, నారికేళకదళీద్రాక్షాఖ్యపాకత్రయా
కలనన్ గోఘృతశర్కరారుచిరభక్ష్య క్షీరశాల్యన్నముం
బలె సంతుష్టి ఘటించునట్టి తెనుగుంగబ్బంబు ప్రబ్బం దగున్ .

౧౨

మందారప్రసవాచ్ఛగుచ్ఛ విగళన్మాధ్వీకధారా స్ఫుర
న్మందాకిన్యమరాపగా తటనటన్మాయూరలాస్యాప్సరో
బృందాంఘ్రిక్రిమరత్ననూపురఝణత్క్రీడా స్వసశ్రావ్యతా
సౌందర్యోక్తి విచిత్రితాంధ్రకవితాస్వారస్య మాస్వాద్యమా .

మాళవికాగ్నిమిత్రే విద్యాపద్ధతిః

శ్రీ అయ్యగారి నరసింహమూర్తి

యా మానవేభ్యో మనోవికాశం వినయసౌశీల్యాది సుగుణ సంపత్తిం కార్యాకార్యవివేకం చ దదాతి సా విద్యేతి మంతవ్యా.అద్యతనకాలే విద్యార్జనాయ సాధనాని బహూని విద్యంతే. పురాతనే కాలే ఏవం విధ బహుముఖ విద్యార్జనా సాధనాని న హి ప్రచురాణి. యది వయమ్ జనగణసంఖ్యాః (Figures of census) పరిశీలయామః తదా స్వాతంత్ర్యాధిగమానంతరం భారతదేశే అక్షరాస్యాః అధికతరాః భవన్తి ఇతి జ్ఞాయతే. కింతు ప్రజానాం అక్షరజ్ఞానేన సహ అవినయః అశ్రద్ధా చ మూఢతాపి చ దినేదినే వర్ధంతే. అస్య హేతుః అయమ్ అద్యతనమానవః స్వమానసిక వికాసానుగుణామ్ విద్యామ్ విహాయ పరీక్షాసు కృతార్థతాదాయి అఙ్క (Marks) సమ్పాదనమేవ ప్రధానలక్ష్యం కృతవాన్ యత్కించిత్ ప్రాప్తవిద్యోఽపి అద్యతనమానవః అనుదినజీవితే ఏతత్ విద్యయా కించిదపి ప్రయోజనం న లభతే. అపి బహుధనవ్యయేన ప్రాప్తవిద్యయా ఈషదపి ప్రయోజనం నాస్తీతి స్వభాగధేయం నిన్దయన్ చిన్తామధిగచ్ఛతి. విద్యాభ్యాసానంతరక్షణే ఏవ జీవికాయై వేదనార్థీభూత్వా యేన కేనా ప్యుపాయేన యస్మిన్ కస్మింశ్చి దపి ప్రభుత్వసంస్థాయాం వా పారిశ్రామిక శాలాయాం వా ప్రవిశతి. స్వకర్తవ్యే శ్రద్ధా నాస్తు. శక్తిర్నాస్తు. కర్తవ్యపరో భవతు వా న భవతు. మాసాన్తే భృతిమ్ ప్రాప్తుం దినగణనతత్పరో భూత్వా తిష్ఠతి. వేతనప్రాప్తి రేవ విద్యాఫలావాప్తి రితి మహాన్ భాగ్యాతిశయ ఇతి మన్యతే. ఏతద్భ్రాంతిః తస్యైవ న కేవలమనర్థదాయీ. కింతు దేశారిష్టపరా అద్యతనవిద్యార్థీ భాషాద్వయం వా త్రయం వా పఠిత్వా త్రీణి శాస్త్రాణి అధీత్య త్రైః సర్వై రపి యుక్తోఽపి కిం కర్తవ్యతావిమూఢ స్సన్ అహోరాత్రమ్ అనుద్దిష్ట ప్రయోజనాభ్యాసయా విద్యయా ధనరూపేణ వా ఆత్మోద్ధరణరూపే

ణ వా ప్రయోజనం కించి దపి నాస్తీతి బుద్ధ్వా ఆత్మనిందా పరనిన్దా స్వభాగ్యవిహీనతాం చ నిన్దతి.

పూర్వస్మిన్ కాలే భారతదేశే వృత్తి(కర్మ)విభాగశః చాతుర్వర్ణ్యం సృష్టం. భిన్నభిన్నకులస్థాః భిన్నభిన్నాః విద్యాః రక్షిత్వా. అవర్ధయన్ తస్మాత్ తాఃవిద్యాఃకులవిద్యాఃఇతి భిన్నవృత్తిసంబద్ధతయా వృత్తివిద్యా ఇతి చ వ్యవహృతాః. తా ఏ వాద్య అస్మాభిః సాంకేతిక విద్యాః ఇతి వ్యవహృతవత్యః అద్యతనకాలే ఇవ, తస్మిన్ కాలే వృత్తివిద్యాభ్యాసా యపాఠశాలాః వా కళాశాలాః వా న స్థాపితాః. వృత్తివిద్యాకోవిదాః వృద్ధాః స్వకర్మశాలా స్వేవ స్వకులబాలకేభ్యః విద్యాప్రదాతారః అభూవన్ అపి చ వృత్తేర్వంశక్రమానుగతతయా తాసు కౌశలం సౌలభ్యం చ తేషాం అప్రయత్నతయా ఏవ ప్రాప్తా. కులవిద్యాం విహాయ అన్యవిద్యాగ్రహణం కులద్రోహ మితి పరిగణితం. "స్వధర్మే నిధనం శ్రేయః పరధర్మో భయావహః. తస్మాత్ అన్యధర్మో అనాచరణీయః" ఇతి తేషాం విశ్వాసః.

తత్తత్కులజనానాం స్వవృత్తివిద్యాసు అధికాదరాభిమానౌ చ స్తః సర్వేషాం వృత్తిమతాం స్వస్వవంశైస్సహ స్వస్వవృత్తీనా మపి అభ్యుదయకాంక్షా అతీవ బభూవ. అయ మేవ విషయః మాళవికాగ్నిమిత్రే గణదాసేన విశదీకృతః. "కామం ఖలు సర్వస్యాపి కులవిద్యా బహుమతా" యద్వస్తు యదా ఆత్మీయ మితి భావితం తదా తస్మిన్ యత్ప్రేమ వర్తతే తాదృశం ప్రేమ నాన్యత్ర దృశ్యతే.

చతుష్షష్టిషుకలాసు ప్రత్యేకమానవ స్యాపి యస్యాం కస్యాం వా ఆసక్తి మవశ్యం వర్తతే తేషు స్థితాం తాదృశీ మాసక్తిం మాతా పితరౌ వా గురవో వా జ్ఞాత్వా తాన్ సుశిక్షితానాం బోధనాపటూనాం గురూణాం సన్నిధానే యది సమర్పయన్తి తర్హి" సూర్య-సూర్యకాన్తమణిన్యాయేన గురుశిష్యా వుభా వపి తేజోవన్తౌ భవతః. ఇయ మే

వార్థం పురస్కృత్య మాళవికాగ్నిమిత్రే గణదాసో మాళవికాం ప్రతి ఇత్థం వదతి. "పాత్రవిశేషే న్యస్తం గుణాంతరం వ్రజతి శిల్పమాధాతుః కథ మితి చేత్ "జల మివ సముద్రశుక్తౌ ముక్తాఫలతాం పయోదస్య" ఇమ మేవ భర్తృహరి రపి "స్వాత్యాం సాగరశుక్తిమధ్యపతితం సన్మౌక్తికం జాయతే" ఇత్యుక్తవాన్. అతః శిష్యాభిలాష మనుసృత్య. సక్ష్మబోధనపటిష్ఠాః గురవః వాంఛితాః.

"దృశ్యం తమసి న పశ్యతి దీపేన వినా స చక్షు రపి" తథైవ స్వాధీతవిద్యాయాః సక్రమప్రయోగాజ్ఞతయా తద్విద్యావ్యర్థా ఏవ.

పూర్వస్మిన్ కాలే గురూణాం విజ్ఞానజిజ్ఞాసా బహుతరా బభూవ. అద్య తు విద్యాపరమార్థ ఏవ బహుశః వ్యత్యస్తో జాతః. అద్య విద్యాపరమార్థః ధనార్జన మేవ.

పూర్వస్మిన్ కాలే విద్యార్థినః న కేవలం యశస్వినః. కింతు వయం భగవతః అముకగురోః శిష్యాః ఇతి సగర్వం ప్రవదన్తి. అద్య తు తాదృశగురుస్మరణపరాయణాః మృగ్యాః. పూర్వస్మిన్ కాలే ఏతాదృశాః శిష్యాః బభూవు రిత్యస్య కాళిదాసవాక్య మేవ ప్రమాణమ్ "దేవశ్రూయతామ్ మయా సుతీర్థాత్ అభినయవిద్యాశిక్షితా దత్తప్రయోగ శ్చాస్మి దేవేన దేవ్యా చ పరిగృహీతః"

అద్యాపి తాసు తాసు విద్యాసు నిష్ణాతారః బోధనపటవః చ గురవ స్సంతి. కింతు తాదృశానాం సామర్థ్యం జ్ఞాత్వా సమ్మానదాతారః మేధావిన ఏవ దుర్లభాః.

విద్యావతః శక్తిం సామర్థ్యం చ పరీక్షితుం అపి సమర్థాః పక్షపాతరహితాః చ యదా లభన్తే తదైవ తస్య ప్రజ్ఞావిశేషాః ప్రకటితాః ప్రకాశితా శ్చ భవన్తి. ఇమ మేవార్థం కాళిదాసః పరివ్రాజికాముఖతః ఉక్తవాన్. మాళవికాగ్నిమిత్రే హరదత్తగణదాసయోః విద్యావిషయవివాదే జాతే తయోః అధికత్వనిర్ణయాయ రాజ్ఞా యాచితా పరివ్రాజికా వదతి. "అలం ఉపాలంభేన పత్తనే

విద్యమానేఽపి గ్రామే రత్నపరీక్షా ఇతి. "అపి చ ఏకేన పరీక్షకేణ ఏవ విద్యావతః శక్తేః సామర్థ్యస్య చ పరీక్షణ మపి న సముచితం. ఇమ మేవార్థం పరివ్రాజికాముఖతః ఉక్తవాన్. సర్వజ్ఞస్యాప్యేకాకినో నిర్ణయాభ్యుపగమో దోషాయ ఇతి సమానవిద్యాకయోః మర్త్యయో స్స్పర్ధాపి సహజతయా వర్తతే. అత ఏవ సుష్ఠూక్తం "స్పర్ధయా వర్ధతే విద్యా" ఇతి ప్రాయః సమానవిద్యా పరస్పరయశః పురోభాగః ఇతి చ.

తర్హి విద్యాయాం సమానకక్ష్యాం గతయోః కస్య ప్రాధాన్యం దాతవ్యం ప్రశ్నః ఇతి చేత్ కవికులతిలక ఏవ సమాధత్తే "నను సమానేఽపి జ్ఞానవృద్ధభావే వయోవృద్ధత్వాత్ గణదాసః పురస్కార మర్హతి ఇతి. అతః సమానజ్ఞానవృద్ధయోః వయోవృద్ధ ఏవ ప్రథమతాం బూలార్హః"

పరీక్ష్యయోః ఏక మేవ పరీక్ష్య పక్షపాతతయా స ఏవ అధిక ఇతి నిర్ణయకరణ మపి అసమీచీనమ్. అన్యస్య గుణ మపి సమ్యక్ జ్ఞాత్వా వివిచ్య ఏవ విజేతా బహూకర్తవ్యః. అత ఏవ మాళవికాగ్నిమిత్రే "తిష్ఠ తిష్ఠ గుణాన్తర మజానన్ కి మితి త్వమాభరణం దదాసి. ఇత్యధిక్షిప్తః విద్యావ్యక్తివిశేషేషు కథం విరాజతే? గురుపదార్హః కః ఏతయో రుత్తర మపి కాళిదాసేనైవ పరివ్రాజికాముఖతః దత్తమ్." శ్లిష్టాక్రియా కస్యచి దాత్మసంస్థా సంక్రాన్తి రన్యస్య విశేషయుక్తా యస్యోభయం సాధు స శిక్షకాణాం ధురి ప్రతిష్ఠాపయితవ్య ఏవ."

ఏకో ముఖ్యవిషయః :— సర్వేఽపి విద్వాంసః గురుత్వాయ నార్హన్తి. "సుశిక్షితోఽపి సర్వః ఉపదేశదర్శనేన నిపుణో భవతి." అద్యతనానాం విద్యార్థినాం విద్యాస్థాయి అధఃస్థితా ఇత్యస్య అయ మేకో ప్రధానహేతుః. ఉపాధ్యాయేషు బహూనాం బోధనాపాటవః మృగ్య ఇతి మమ మాశయః."

అద్యతనేషు కతిపయాధ్యాపకేషు పరీక్షాసు ప్రథమశ్రేణ్యాం ఉత్తీర్ణేష్వపి బోధనాశక్తిః లోపభూయిష్ఠా ఇతి సర్వసాధారణతయా సర్వైరపి అవగమ్యతే ఏవ. తాదృశగురూణాం యే విద్యార్థినః తే ఆసక్తిహీనాః భూత్వా యేన కేనాప్యుపాయేన ఇయం పరీక్షా అతిక్రాంతవ్యా పరీక్షాకృతార్థతైవ జ్ఞానాదధికం ఇతి భావయన్తి. విద్యార్థినః ఏకస్మిన్నపి విషయే ఆసక్తిప్రవేశో మాస్తు నామ స గురువన్యాసేన ప్రచోదితా భూత్వా "అయం విషయః క్షుణ్ణతయా జ్ఞాతవ్యః" ఇత్యేవం ప్రాయేణ కుతూహలేన తం ఉద్దీప్తం కర్తుం గురుః సమర్థః అవశ్యం భవితవ్యః. అతః యది విద్యార్థినాం విద్యాప్రమాణాభ్యుదయః వాంఛితం తర్హి ప్రథమతయా యే బోధనాపటవః తే ఏవ ఉపాధ్యాయ పదవీషు పక్షపాతతయా నియోజ్యాః.

కేచన గురవః ఆత్మానాం బోధనాశక్తిహీనతాం జానంతి. తథాపి అన్యత్ర ఆత్మాభ్యుదయమార్గశూన్యత్వాత్ అథవా ఉపాధ్యాయవృత్తౌ స్థితం లాభ మపేక్ష్య వా తత్పదవ్యామేవ స్థిత్వా ఇతస్స్వయమభివృద్ధిమార్గం దర్శయితుం అసమర్థాః భూత్వా ఉభయమారకాః భవన్తి. యే సంపాదితజ్ఞానాః తేఽపి ఉపాధ్యాయాః అజ్ఞాః ఇవ శతశః సహస్రశః విద్యార్థినాం జీవనస్య నాశకాః భవన్తి. ఏతాదృశాః ఉపాధ్యాయాః అద్య గణనాతీతాః ఇతిచే దుక్తం తర్హి న క్రోధస్య నాశ్చర్యస్య అవకాశః అవసరో వా. కేచన అన్యవిధాః గురవః సన్తి. తేఽపి ఆత్మనః అశక్తి మసామర్థ్యం చ జానన్తి. స్వశిష్యాణాం స్వకృతం అన్యాయం చ జానంతి. తథాపి యదా స్వాత్మజాః యాంకామపి పాఠశాలాం గత్వా స్వశిష్యా ఇవ అయోగ్యాః జాయన్తే. తదా తత్పాఠశాలాగురవః అయోగ్యాః అసమర్థాః శిష్యవిత్తాపహారకాః ఇతి దూషయన్తి. యుక్తమేవ. "స్వదోష వేత్తా నైకోఽప్యస్తి" పరోపదేశవేళాయాం సర్వే వ్యాసపరాశరాః "యది ఉపాధ్యాయాః ఏవ ఏవమ్ వక్తారః, అన్యేషాం విషయం కిం

ప్రష్టవ్యమ్ అతః? ప్రత్యుపాధ్యాయః అపి తత్పదవ్యాం నియమన పూర్వమేవ తస్య బోధనసామర్థ్యే ప్రత్యక్షతయా పరీక్షితవ్యః. అయ మేవ సముచితో మార్గః పురస్థితానాం విద్యార్థినాం బోధనా మేవ యోగ్యతాపత్రం న విశ్వవిద్యాపరిషద్దత్తం యోగ్యతాపత్రం యోగ్యతాపత్రమ్. త ద్దృష్ట్వా ఏవ తస్మై పదవీదానం అయోగ్యం."

ఇతఃపరమ్ గురుశిష్యోపరి సువిపులం ఉచ్యతే. యదా పునర్మందా మేధా, శిష్యోప దేశం మలినయతి తదా ఆచార్యస్యదోషోను ఇతిప్రశ్నః గణదాసేన సమ్యక్ ఆక్షిప్తః. "వినేతు రద్రవ్యపరిగ్రహోఽపి బుద్ధిలాఘవం ప్రకాశయతీతి" తథాహి మేధావినే ఉపదేశ స్సులభః అల్పమేధావినం తత్సమానవిద్యావంతం కర్తుం కష్టమ్. అతః ఏకస్య విద్యావిషయే అభిలాషశూన్యత్వే హేతుః న కేవలం తస్య మానసిక స్థితిః, గురుణాం బోధనవిషయికదోషోఽపి.

కాశ్చి ద్విద్యాసంస్థాః మేధావినః ఏవ విద్యార్థినః ప్రవేశం దత్త్వా వయం సక్రమమార్గే క్రమశిక్షణాపూర్వకం సమర్థోపాధ్యాయ సన్నిధౌ యోగ్యశిక్షాం కల్పయామః. అతః అస్మాకీనవిద్యార్థినః ఉత్తమాజ్కాసహితాః పరీక్షాసు కృతార్థాః భవంతీతి ఘంటాఘోషం భణన్తి. యది తద్విద్యాసంస్థాగురవః మాళవికాగ్నిమిత్రోక్తరీత్యా "ధీమంతః బోధనాపటవఃతర్హి సామాన్యవిద్యార్థినాం నిషేధః కుతః? (న జానే!) పూర్వపరీక్షాసు యే విద్యార్థినః ఉత్తమాజ్కాసంపాదకాః విశిష్య యే మేధావినః తేషా మేవ తాసు సంస్థాసు ప్రవేశోదీయతే ఖలు. అత ఏవ తాసాంసంస్థానాం కీర్తిలాభోఽపి. అయమ్ సహజః సాధారణః అనాశ్చర్యకరః ఇతి అజ్ఞాత్వా జ్ఞానినః అజ్ఞానిన ఇవ తాం సంస్థాః స్తుత్వా మక్షికా ఇవ స్వపుత్రప్రవేశార్థం తాసు పతంతి. తాసు సంస్థాసుయాని యాదృశనిబంధనానివర్తన్తే తానియది సర్వాసాం సంస్థానాం కల్ప్యంతే.తర్హి సర్వసంస్థా స్వపి తాదృక్ ఫలమే వలభ్యతే

ఇత్యేవ తావన్మాత్ర మపి ఆధునికాః విద్యాధికృతాః నైవ జానంతీ త్యహో యది తత్కీర్తి మతీషు సంస్థాసు సామాన్యవిద్యార్థినాం ప్రవేశం దాతవ్యం ఇత్యాజ్ఞా ఏకదా కల్ప్యతే. తదా తాసాం సామర్థ్యం విశదం భవతి, తాదృశవిద్యాసంస్థా స్వపి ప్రత్యేకబోధః. (Private Tution) అస్తీతి ప్రాయశః స్వల్పసంఖ్యాకానా మపి జ్ఞాతపూర్వ మితి భావయామి. యత్ర ప్రత్యేకబోధనాత్మకవాణిజ్య మధిక మస్తి తత్ర కక్ష్యాబోధః (Teaching in a class room) నాస్తీ త్యేవార్థః

విద్యార్థీ బహుమందమతి రేవ అస్తు. తథాపి సజ్జనసాంగత్యేన తస్తు రివ ధీప్రకాశసౌరభ్యం లభతే. కించ" మందో ప్యమందతా మేతి సంసర్గేణ విపశ్చితః పంకచ్ఛిదః ఫల స్యేవ నికషే ణావిలం పయః.

ఇతఃపరం యథార్థపాండిత్యవతః బోధనాసామర్థ్యశాలినః గురూ నధికృత్య వక్ష్యే మాళవికాగ్నిమిత్రే కాళిదాసః వదతి" లబ్ధాస్పదో౽స్మీతి వివాదభీరో స్తితిక్షమాణస్య పరేణనిన్దామ్ యస్యాగమః కేవల జీవికాయై తం జ్ఞానపణ్యం వణిజం వదన్తి. ఏతాదృశాః వణిజః అద్య బహవో దృశ్యన్తే. యదివిద్యాభ్యుదయ ఏవ వాంఛితః ఏతాదృశం వాణిజ్యం సంపూర్ణతయా నిషేధ్యం. ఇద మేవ వాణిజ్య మిదానీం విద్యాసంస్థాసు ప్రచలితస్య అక్రమవర్తనస్య మిత్రిం అనేన వాణిజ్యేన ఇవ శిష్యవిత్తాపహారక ఉపాధ్యాయవణిజాం అశ్రిద్ధాహేతోః నిర్ధనాః అజ్ఞాః కతిపయవిద్యార్థినః భ్రష్టా భవన్తి. గురూణాం శిష్యాః పుత్రా ఇతి మహాభారతవాక్యం. తేషాం గురుర్నైవ నిష్పక్షపాతతయా భవిష్యన్మార్గః. నిర్దేశ్యః శిష్యయోగక్షేమవాహకః గురు రేవేతి మాళవికాగ్నిమిత్రే ధారిణీవచనమ్.

కవికులతిలకేన కాళిదాసేన ప్రశంసితః మహాకవి ర్భాసో౽పి స్వీయే పంచరాత్రే శిష్యపాపం గురో రపి" ఇ త్యుక్తవాన్. పుత్ర

స్య ద్వాదశవర్షాధిగమపర్యంత మేవ తన్మాతాపిత్రోః తస్య గుణదోషౌ ప్రతికర్తృత్వం తదనంతరం తాభ్యాం యది సపుత్రః యోగ్యగురుసన్నిధానర్పితః తస్య పాపం గురో రేవ న మాతాపిత్రోః ఇత్యపిత్రోః ఇత్యపి తేన విశదీకృతం॥

శ్రీరామచంద్రస్య కీర్తిచంద్రికా మివ ఉత్తరామచరిత రచనతయా స్వకీర్తిచంద్రికా మపి చతుర్దశాసు వ్యాపినీం యో మహాకవిః కృతః సః భవభూతిః తస్మి న్నేవ గ్రంథే విద్యాగ్రహణబోధనతత్త్వమేవమ్ ఉక్తవాన్" వితరతి గురుః ప్రాజ్ఞే విద్యాం యథైవ చ తథా జడే న చ ఖలు తయో ర్జ్ఞానే శక్తిం కరోత్యపహన్తి వా భవతి చ పున ర్భూయాన్ భేదః ఫలం ప్రతి తద్యథా ప్రభవతి శుచి ర్బింబగ్రాహే మణి ర్నమృదాం చయః.

ఏతేభ్యః విషయేభ్యః జ్ఞాతవ్యం ఇత్థం సంగృహీతమ్. ప్రథమతః యో విషయః విద్యార్థినః అభిమతః ఇతి సంరక్షకై జ్ఞాతవ్యః తదనంతరం సః తద్విషయబోధనసమర్థగురుసన్నిధౌ అర్పితవ్యః గురువరణే బోధనసామర్థ్యమేవ ప్రమాణమ్. న కేవలం విశ్వకళాపరిషద్దత్తం యోగ్యతాపత్రమ్ కుత ఇతి చేత్ సర్వేషాం విదుషా మపి బోధనా సామర్థ్యం దుర్లభం. బోధనాశక్తిరహితాః ఉపాధ్యాయాః స్వయం భ్రష్టవా అభ్రష్టవాఅనువత్సరంసహస్రశః విద్యార్థీ నాం జీవననాశకాః భవన్తిప్రత్యేకబోధన (Private Tution) నామతయాయద్వాణిజ్యం ప్రచలితం తత్ తత్క్షణం నాశయితవ్యం. అన్యశ్చ విశేషః యది యః కశ్చన విద్యార్థి సందిగ్ధం విషయం కక్ష్యాయాం(in the class room) పృచ్ఛతి తస్య సందేహాః యోగ్యోత్తరార్హాః స న నిన్దార్హః ప్రశ్నః స చ అపరాధః. సందిగ్ధప్రష్టారం దూషయిత్వా ముఖపిధానకరణం మహాద్రోహ ఇతి సర్వైరపి ఉపాధ్యాయైః అవగంతవ్యమ్. ప్రస్తుతవిద్యాదృష్ట్యా యది విద్యాప్రమాణాభ్యుదయః వాంఛితః తర్హి ఏతదంశాః అవశ్యాచరణీయాః.

శివకవి గౌరనమంత్రి–అతని కృతులు

శ్రీ బండారు తమ్మయ్య

శ్రీశైలక్షేత్రమున శ్రీ చెన్నమల్లికార్జునస్వామి సన్నిధిని క్రీ॥శ॥ 1440 ప్రాంతమున విరచితమయిన శ్రీనాథమహాకవి శివరాత్రి మాహాత్మ్యము తరువాత (తత్సమీపకాలముననే యచ్చట వెలువడిన గౌరనమంత్రి శివకృతులు హరిశ్చంద్రోపాఖ్యానము, నవనాథ చరిత్రమునను రెండు ద్విపదకావ్యములు. వీనిలో నవనాథచరిత్రము, శ్రీనాథుని శివరాత్రి మాహాత్మ్యమువలెనే యప్పటి శ్రీశైలక్షేత్రపరిపాలకులగు వీరశైవభిక్షావృత్తి మఠాధీశ్వరులయి యాస్థానమున శాంతిభిక్షావృత్తి యతీశ్వరు నానతివయి నయిదాశ్వాసముల రచితమయి యాతని ప్రేరణమున శ్రీమల్లికార్జునస్వామికే యంకితము గావింపఁబడినది. ఇందాశ్వాసాద్యంతములందు భిక్షావృత్తియతీశ్వరుని వైభవము ద్వేలముగ వర్ణింపఁబడినది. శైలినిబట్టి చూడ నిది గౌరన మునుముందు రచించిన ప్రాథమికకృతియని తలంపఁదగియున్నది. హరిశ్చంద్రోపాఖ్యానమింతకన్నఁ బ్రౌఢతరశైలిలో నుండుటచే నది యా తరువాతనే విరచితమయి యుండునని తలంపనగును. ఇదికూడ శ్రీ మల్లికార్జునస్వామికంకితము చేసినట్లు గౌరన విస్పష్టముగ నందుఁ బేర్కొనకున్నను నిదియు నా స్వామికే యంకితమయినట్లు మనమూహింపఁదగును. అందలి గ్రంథారంభముగనుడు–

"శ్రీగిరిజాధీశు శ్రీగిరినాథు । నాగచర్మాంబరు నాగకేయూరు
బాణవత్సలుఁ బంచబాణసంహారు । వాణీశవినుతు గీర్వాణేశవంద్యు
గంధర్వకిన్నర గాంధర్వలోలుఁ । గంధరశ్యామల కంధరోదారు
దారుణాంధకదర్ప దళనప్రచారు । జారుజాంబూనదు శైలకోదండు
గారుణ్యజలధి గంగాధరునభవు । శారదాచందన శారదాంభోద
మల్లికాకర్పూర మాలికాయశుని । మల్లికార్జునదేవు మహితవిభావు
మాపాలనేపట్ల మమ్మేలువేల్పుఁ । బాపాళిఁబాప సద్భక్తిఁ బూజించి

పరమయోగేంద్ర వ్యాప్తపద్మసద్మముల। మరగి క్రీడించెడిమాయలఁ దేటె
గడునొప్పు భ్రమరాంబికామహాశక్తిఁ। దదయకవరములు దయసేయ
గొలిచి।

మఱియునటు తరువాత "భూతనాయక పాదపూజాభిరతుఁడ।
గౌతమగోత్రుండ గౌరనాహ్వయుఁడ। సరససాహిత్య లక్షణవిచక్షణుఁడ బిరుదవిఖ్యాతిచేఁ బెంపొందువాఁడ" ననియు గ్రంథాంతమున "భ్రమరాంబ ప్రసాద సంప్రాప్తకవిత్వ। సుమహిత సామ్రాజ్య సుఖపరాయణుఁడు। చతురసామాన్య లక్షణచక్రవర్తి। ప్రతివాదిమదగజ పంచాననుండు" అనియు వ్రాసికొనినాడు. ఇందుచే నితఁడు శ్రీమల్లికార్జున స్వామి, భ్రమరాంబికాదేవులకు వంశానుగతముగనే వఱలిన సహజ భక్తుఁడనియు నవనాథ చరిత్రమువలెనే యీ హరిశ్చంద్రోపాఖ్యానమునుగూడ మల్లికార్జునస్వామికే యంకిత మొనర్చెననియు నిరాఘాటముగ నెంచవచ్చును.

శ్రీరంగ మాహాత్మ్యము, రత్నశాస్త్రము, కవిగజాంకుశమునను కృతులరచించి ప్రశస్తిగాంచిన యీతని తనయుఁడు భైరవకవిగూడ దనకృతులలో

క॥ భ్రమరాంబికా మహేశ్వర।
సముదిత నిరవద్యహృద్యసాహిత్యకళా।
క్రమవిమలప్రతిభాసం
క్రమణుఁడ, మతిశాలియైన గౌరనసుతుఁడన్॥

క॥ శ్రీమత్పరమశివానన
తామరసవికాసలీలఁ దనరినభ్రమరాం।
బామధుమత్తభ్రమరిక
నామానసరసిరుహము. నన్ వసియించున్॥

అనివ్రాసికొనినాఁడు. ఇందుచే గౌరనయు నాతనిసుతుఁడు భైరవ

కవియు భ్రమరాంబికావరప్రసాద లబ్ధసరసకవితా సంపన్నులనియు నిరువురు మల్లికార్జునస్వామి భక్తులనియు శ్రీశైల ప్రాంత వాస్తవ్యులనియు మన మెంచదగును. గౌరనమంత్రి యీరెండు ద్విపదకావ్యముల యవతారిక లందును దాను సింగయ మాధవక్షితిపాల మంత్రిపుంగవుఁడయిన పోతరాజునకుఁ దమ్ముఁడయిన యయ్యలమంత్రి తనయుఁడనని చెప్పికొనినాఁడు. వీనినిబట్టి సింగయ మాధవక్షితిపాలుని వివరములు మనకు విస్పష్టముగఁ దెలియరావు. ఈ గౌరనమంత్రి సంస్కృతమున "లక్షణదీపిక" యను ఛందశ్శాస్త్రముగూడ నొకటి రచించెను. అందు "అస్తి ప్రశస్తావనిపాల మౌళిరత్నావళీ రంజితపాద పీఠః। రేచర్లవంశార్ణవ పూర్ణచంద్రా మహాబలస్సింగయ మాధవేంద్రః॥ అని కొంత వివరించినాఁడు. రేచర్లవంశ్యుఁడయిన యీసింగయ మాధవేంద్రుఁడు గౌరన పెదతండ్రి పోతరాజామాత్యున కేలికయని వెలుగోటివారి వంశచరిత్రమునం దుదాహృతమయిన యొక శ్లోకమునుబట్టి తెలియుచున్నది.

శ్లో. శ్రీమతో మాధవేంద్రస్య రాజ్యాంగైక ధురంధరః।
మంత్రీ పోతననామాసీత్ సర్వశాస్త్ర విశారదః।
యస్యామాత్య శిఖామణేః । కవివరస్తోకైకపాత్రీకృతాం।
మత్వావాక్పతి రిద్ధనీతి సుభగాఁ వాగ్వైఖరీం లజ్జతే।
సోఽయం పెద్దన మంత్రివర్యతనయః శ్రీ పోతరాజోన్వహం
దేవస్యాస్య మహోపకార రచనాం సమ్యఙ్ముదాచీకరత్॥

రేచర్లవంశ్యులు, పద్మనాయక వీరులు, తెలంగాణ మండలి రాచకొండ, దేవరకొండ రాజధానులుగాఁ గాకతీయ సామ్రాజ్యపతనానంతరము పరాక్రమోపేతులయి చిరకాలము పరిపాలించినట్లు చరిత్ర ప్రసిద్ధము. ఈ రావువంశ్య సింగయ మాధవనృపాలుఁడు రామాయణమునకు రాఘవీయమను టీకను రచించి యశంబుగాంచెనని యాతని ధర్మపత్ని, రాచకొండ సమీపమందలి నాగార గ్రామములో శాలి-

వాహనశకము 1349 (1427 *A. D.*) లో నొక శిలాశాసనము నెల కొలిపెను.

శ్లో. శాకాబ్దేనిధివార్ధి రామశశిగేష్వబ్దే ప్లవంగే శుభే
మాసేప్యాశ్వయుజే రఘూద్వహాపదేయో రాఘవీయాహ్వయమ్
టీకామర్థపటు ప్రబోధఘటనా మాణిక్య పుష్పాంజలిం
కృత్వారాజతిరావు మాధవనృపో రామాయణస్య శ్రియే

కావున క్రీ॥శ॥ 1427 సంవత్సర ప్రాంతమునందుండిన సింగయ మాధవ నృపాలుని మంత్రి పోతరాజు తమ్ముని కుమారుఁడయిన మనగౌరనకవి శ్రీనాథమహాకవి కించుమించుగ సమకాలీనుఁడయి హరిశ్చంద్రోపాఖ్యాన నవనాథచరిత్రములను క్రీ॥ శ॥ 1440-1450 ప్రాంతమున రచించియుండునని మనము తలంపనగును.

ఇఁక నీకవివరుని కృతుల పరిశీలనమునకుఁ గడంగుదము.

(1) హరిశ్చంద్రోపాఖ్యానము :-సత్యసంధుఁడని పేర్వడసి భరతఖండమును బాలించిన హరిశ్చంద్ర చక్రవర్తి షట్చక్రవర్తులలో నొకఁడు. ఇతఁడు ఇక్ష్వాకువంశజుఁడు. అయోధ్యాపురము రాజధానిగా నేలినవాఁడు. ఇతని సత్యవ్రత చరిత్రము జగద్విఖ్యాతమయి యాబాల గోపాలముగ భారతదేశమున వన్నెకెక్కియున్నది. వేదములందును, స్కాందపురాణ, మార్కండేయపురాణములందును గూడ నది వర్ణిత మయియున్నది. స్కాంద మార్కండేయ పురాణములందలి కథలలోఁ గొన్ని స్వల్పభేదములున్నవి. ముఖ్యముగా మార్కండేయపురాణములో హరిశ్చంద్రుని భార్యపేరు శైబ్యయని యుండగా స్కాందపురాణమున చంద్రమతియని యున్నది. మార్కండేయ పురాణకథ యుత్తర హిందూస్థానమునను, స్కాందపురాణకథ దక్షిణహిందూస్థానమునను వ్యాప్తములైనవి. స్కాందపురాణమననుసరించియే గౌరనామాత్యుఁడే హరిశ్చంద్రచరిత్రమును మునుముందు పూర్వకథ, ఉత్తరకథయును

రెండుభాగములుగా నాంధ్రభాషలో ద్విపదకావ్యముగ రచించి నాఁడు. దానినిబట్టియేతర్వాత శంకరకవి,కంచిశరభకవి,మల్లారెడ్డియను కవీంద్రులు పద్యకావ్యములు రచించిరి. వీనియన్నిటికి మూలము గౌరనమంత్రి ద్విపదకృతియేయని తలపవచ్చును. ఈతనిద్విపదకావ్య మందలిశైలిమృదుపదసంఘటితమైలోకోక్తిస్వభావోక్తిసంయుతమయి ధారాశుద్ధికలిగి ప్రౌఢతరముగను, హృదయంగమముగను నలరారు చున్నది. వీరశైవ కవిశేఖరుఁడును పాలకురికి సోమనాథుని బసవ పురాణ పండితారాధ్య చరితములను గౌరన బాగుగా బరిశీలించి యాతనివలెనే జాను తెనుంగుపై మక్కువగొని జాతీయత జాలు వాఱనీయని తెలుగు బలుకు నుడులతో వెలయించిన తావు లీకృతి యందు బలుతావులగాననగును. అందందు సంస్కృత పదబంధములో దీర్ఘసమాసములు ఘటించినతావులును గనవచ్చుచుండును.

మచ్చునకీక్రింది యుదాహరణములఁదిలకింపుఁడు.

"మందార మంజరీ మంజుమరంద। నందదిందిదిర నందనారామ।
కమనీయవికసిత కనకారవింద। కమలినీతటలతాగారలతాంత।
రచితశయ్యాతల రతిరయగళిత। కచభరసురపుర గణికాకపోల।
కలితఘర్మోదక కణగణమిళిత। మలయసమీర కోమలకంపితాగ్ర।
మహితచిత్రధ్వజ మాలాసహస్ర। సహితచింతామణి సౌధపాళిక।
నందంద డెందంబు నందునెయ్యంబు। పొందొంద నీయింద్రు ముఖులతో గూడి॥
వేడుకసలిపెద వేని నీబొంది। తోడనేనిన్నునింద్రుని పురికనుతు॥"
"అరుణారవిందంబులడుగులుగాఁగ। దరులఁగ్రుమ్మరువనదంతావళముల
యురుతరతుండంబు లూరులుగాఁగ। సరససైకతసీమ,జఘనంబుగాఁగ।
సురుచిరంబగు మేటిసుడినాభిగాఁగ। గరమొప్పుచిరుతరగలు వళుల్ గాఁగ।

మనుదీఁగనాచులేనూఁగారుగాఁగ । నెనయుజక్కవలుపాలిండ్లనుగాఁగ।
జెలువంపు బిసములుసేతులుగాఁగ। వెలివమ్మివదనార విందంబుగాఁగ।
సరవి బెల్లెసఁగెడు జలకణపంక్తు । లరుదార మౌక్తిక హారముల్ గాఁగ।
నవలఁగీడించు రాయంచలరవము । నవ హేమనూపురనాదంబుగాఁగ।
బెనుపొంద నెరసిన ఫేనంబు దెలుపు । దనరారుచున్న చందనచర్చగాఁగ।
గూలాననీరుహకుసుమపరాగ । జాలంబు చిత్రవస్త్రంబుగా మెరయ
జనలోకపావని జాహ్నవిగంగ । గనుగొనిహస్తపంకజములు మొగిచి"
"కుఱువెండ్రుకలకోరకొప్పిడికావి। యవుడుతలనిట్టునట్టునుజుట్టి
జేగురుబొప్పిట్టి చెవిమొసంకుగోడువు । లాగుగా వ్రేలఁ దెల్లనిముద్దునిల్పి
తోలులువోయినపాత్రత తోలునుగప్పి । బలుగత్తి మొలనచ్చుపడ
నమరించి।
కడుమైలపీవికఁగాసించినడుము । బడికి వేసినయురవట్టుబిగించి ।
యెడమచేఁబసుమాంస మేర్చినగుదియు । గడమాచేనినుపయుంగరము
లగుదియు।
గడజాతిగాఁబూనికిందుసందడిని । జడియుచుశంభశిశంభశియనుచు।
దోమముగా మెఱసెడి తన మేనికుష్ఠు। పొలుసక్కజమ్మనిపొలయుమక్షికల
గుంచియతోఁజోఁవుకొనుచు చెన్నలర। మించికందెనూనె మేఁగినట్లున్న।
మొగమునఁజీకట్లుముడివడఁగల్లు। సగముద్రాఁవినకుండఁజంకలోనిఱికి।
మీఱినమదమున మెయి దేలగిలఁగఁ। బొఱంగ పెడపాటఁ బాడుచు
బయలు।
జాఱుచునల్లపచ్చనిపొడిమిఱింగి। కోరమీసమునుల్చిగుజ్జెజ్జజేసి।
కెలనివారలబూతుగెరలఁ బెట్టుచును । దొలగురాజెవ్వడు దొరయెవ్వ
డనుచు।
డ్రాగినరోజుమత్తుగొనియున్న । లాగులనల్ల నల్లనవృపుగదిసి॥

(వీరబాహుని చండాలరూపవర్ణన)

"వెన్నముద్దకురూపు పెట్టినమాడ్కి । నున్న మెత్తని మేననొప్పెడివాడు।

ఎన్నడు నెండకన్నెఱుఁగనినిసువు। కన్నులముత్యాలుగార నేడ్చెడిని
మున్నగు జాతీయములు।

“అంతుగానాఁబోతు అంకె వేసినను। గంతులుదక్క నేకంఠీరవంబు।
నీరువట్టాఱునే నెయిద్రాకొనిన”। “కాదవిమునిఁద్రాకుటఁ గాలుదీయ
కుము।”

“బెడిదంపు బావురుఁబిల్లి వాతికినిఁదోడిబడ రాచిల్కదోయుచందమున”

ఇటువంటిలోకోక్తులు, అసంఖ్యాకములుగ నీకృతియందు గానవయి ముద్దులొలుకుచుండును.

(2) నవనాథచరిత్రము :- దీనిని శ్రీగిరియను కవిరచించిన పద్య కావ్యమునే ద్విపదకృతి వ్రాసినట్లు గౌరన యుదాహరించినాడు. ననుసరించె కాని యామూలకృతి మనకు లభింపలేదు. ఆశ్రీగిరికవి యెవరో యని కూటమునకు సరిగాఁదెలియరాదు. పాలకురికి సోమనాథకవి ప్రత్యర్థియై మతవివాదములలో నాతనిచే నోటువడిన యనంపర మాతనికి శిష్యుఁడయి వీరదీక్షవడసిన చక్రపాణి రంగనాథుఁడె. శ్రీగిరినాథవిక్రమయను పేరితో శ్రీమల్లికార్జునస్వామి స్తుతులొన రించిన పిమ్మట శ్రీగిరినామధేయమును ధరించెనేమోయని నేనభిప్రాయ పడుచున్నాను. నవనాథసిద్ధులు వైష్ణవమునందును శైవమునందును గూడఁగలరు. గౌరనకృతి శైవనకనాథులకు సంబంధించినది. అందు వర్ణితులయినవారు (1) శివుఁడు (2) మీననాథుఁడు (3) చౌరంగి (సారంగధరుఁడు) (4) గోరక్షనాథుఁడు (5) మేఘనాథుఁడు (6)వాగార్జునుఁడు (7) సిద్ధబుద్ధుఁడు (8) విరూపాక్షుఁడు (9) కణికుఁడు. ఇందు తండ్రిచే సవతితల్లి చిత్రాంగి దుస్తంత్రముచేఁ గాలుసేతులు నఱకు వడిన సారంగధరుఁడే చౌరంగి. మీననాథుని యనుగ్రహమున మరల ఖండితావయవముల యథాస్థితిలోఁ బడసినవాఁడు. ఇతని కథ యాంధ్ర దేశీయులకు జిరపరిచితము. సారంగధరుని తండ్రి రాజమహేంద్ర

వరమునేలిన రాజరాజనరేంద్రుఁడేయని, యీకథ జరిగినది. రాజమహేంద్రవరముననే యని మనవారి యైతిహ్యము. కాని చామకూర వెంకటకవి రచించిన సారంగధరచరిత్రమునుబట్టి యిది మాళవదేశమునకు సంబంధించినదిగాఁ గాన నగును. ఈద్విపదకావ్యశైలి హరిశ్చంద్రోపాఖ్యానశైలి యంతరసవంతము ప్రౌఢముకాదని యిది గౌరన ప్రాథమిక కృతికావచ్చునని మున్నే చెప్పియుంటిని. ఇందుఁ జెప్పఁబడిన కథలు చాలవఱకు మనోహరములై చదువ నింపుగొలుపుచుండును. అందును వంచకపురోహితునికథ మిగుల బాగుండును.

ఒక బ్రాహ్మణుఁడు రాజపురోహితుఁడు సౌందర్యవతియు, యౌవనవతియునగు రాజపుత్రికను గామించి మాయోపాయముచే దక్కించుకొన నెంచి, యామె రాజమందిరమునందుండుటవలన రాజ్యము, రాజవంశమును నిర్మూలమగుననియు, నట్టియరిష్టములు దొలఁగించుటకై యామెను స్వర్ణాభరణపూరమయిన మందసమునందుంచి తలుపులుమూసి దానినొక తెప్పమీఁద నెట్టి నదీప్రవాహమున విడువవలెననియు రాజునకు నుర్బోధగావించి నమ్మించి యొప్పించెను. రాజాప్రకారముగాఁ జేసినపిమ్మట నీటివాలునఁబడి కొట్టుకొనిపోయెడి యాపెట్టెను బట్టుకొని యొడ్డునబెట్టి యొక మఱుఁగుప్రదేశమున దానిని బదిలబరుపుడనిముందుగా నతని శిష్యులకుఁజెప్పి నియమించెను. ఇంతలో నాతనిశిష్యులు దానిని బట్టకమున్నే పరిసరారణ్యమున వేటకు వచ్చి డస్సి దప్పిదీర్చుకొన నెంచి యేటియొడ్డునకువచ్చిన రాకుమారుండొకండు చూచి యాపెట్టెను నొడ్డుకుచేర్చి తలుపులు తెరచిచూచి యందున్న రాకుమారినిగాంచి మోహించి. యామెవలన వృత్తాంతమెఱింగి గాంధర్వవివాహమున నామెను బరిణయమయి కొనిపోయి మందసలో దాను వేటాడి పట్టుకొనిన యెలుగొడ్డు నొకదానినిబెట్టి తలుపులు మూయించి యథాప్రకారము నదీప్రవాహమున ద్రోయించెను.

పురోహితునిశిష్యులు దానినాపి యొడ్డునజేర్చి భద్రపరచి గురువునకు సమర్పించిరి. సంతసముతోనాతడు రాకుమారిని గాన యువ్విళ్ళూరుచు మందసమూఁత దీయింపగానందలి భల్లూకమాతనిపైఁబడి భక్షించి యాతని దుష్కృత్య ఫలితము నావెంటనే యాతని కనుగ్రహించెను.

ఈకధనుండి కొన్నిపంక్తులు నిటనుదాహరింతును.

"చెడితిరా! యికనేమిచేయుదుననుచుఁ। గడుపును బిసుకుచుఁగటకటా యనుచు।

నిలిచినచోనొకనిమిషార్థమైన। నిలువనోపక కూడు నీళ్లు దుబాసి

కడుఁజాలిఁబొంనుచుఁగన్నంబులోన। వడితేలుకుట్టిన వానిచందమున

వెడఁగురీతినిగడు వేదనఁజాల। నడరుచునొకయుపాయమునుజింతించి

....

విను వినకుండుము వివరించికొనుము। కొనకుండుమనుచును గుటి లాత్ముడతని

చెవిజూసి కూఁతురుచే వ్రాఁతఫలమువివరించి చూచితివినుమీకుమారి

నీయింటనుండిన నీవు నీపజలు। నీయేలుదేశంబు నిర్మూలమగుదు

రనవిని భీతితోనతఁడాడుమాట।తనకునంతకుమున్న తారాణయగుట

తలపోని యక్కట! తల్లిపెంచినవి।మెలమినీ బాలికయే గతివిదువ

నెడలుబడుబుద్ధినీయువిదయనాకుఁ।గొడుకైనఁగూఁతైనఁగూర్మినెన్నొన్న

....

వెఱతుమునీమాటవ్రేలెడుగడవ। నెఱిఁగింపుమీపాపనేమిచేసెడిది

నావుడుసిద్ధించెనాకోరికనుచు। భావంబులోపలఁబ్రమదంబుమోపి

యాతఁడిట్లనె వసుధాధిప;మిగులఁ। జాతురిగామందసంబును జేసి।

యాలోనమణికనకాంబరాభరణ జాలంబుతోడనీచపలాక్షినుంచి।

తలుపులువదలించితగు తెప్పమీఁద। బోలుహొందనునుచియుప్పొంగు పెన్నిట।

వెసజాఱవిడిచినలేకగశుభము। వెసఁగుమీకెల్లను నెలనాగ భాగ్య।

....

నృపతియాకన్యపాణిగ్రహణంబు । విపులసమ్మదమున వెలయఁగావించి।
మనమార మొదలనమ్మందసనున్న। ఘనమైనవస్తువుల్ గైకొనియుండఁ
బూనితానంతకుమున్న వేఁటాడి । బోనులోఁ దెచ్చిన భూరిభల్లుకము।
జోరగొప్పితలువులచ్చులు వదలించి।తిరముగాఁదొల్లిటి తెప్పపై నునిచి।
యేటిలోవిడిచియాయింతిదోడ్కొనుచు ఘోటకభటదంతికోటలతోడఁ
దనపురి కేఁగెనుదవంతరంబ । యనువునఁజనుచున్న యామందసంబు
వడుగులుగనియుబ్బివడిఁగుప్పిగంతు ।లిడుచునొండొరులఁబల్పిడి
కేకలిడుచుఁ
గొట్టిఅంకెలు వేసికొనుచుఁ జెలంగి । పట్టిమాదసఁ దెచ్చివరగనయ్యేటి
పొంతబ్రిచ్చినప్రబ్బపొదలలోనునిచి । సంతసంబెసఁగనొజ్జలరాక కెదురు
చూచుచునుండనచ్చోటనువిప్రుఁ । డేచేటుపాటుదానెఱుఁగక దక్కె।
రాచకూఁతురుమనోరథసిద్ధియెసఁగె । నాచపలాక్షి జయ్యనఁబొందకున్న
నేచినయీమనం బెట్లావవచ్చు?......................................"

తనకృతులరెంటిని శ్రీశైలక్షేత్రముననే రచించి యంబా మల్లికేశ్వరుల కంకితమొసంగిన శివకవివతంసుఁడు, గౌరనమంత్రి సర్వవిధముల ధన్యతముఁడు. చిరస్మరణీయుఁడు. ఆంధ్రసోదరులు వానినాదరములోఁ జదివి యానందించి తరింతురుగాక!

గౌరనవీరశైవకవిశేఖరుఁడగు పాలకురికిసోమనాథుని మార్గము ననుసరించి తన ప్రధానకావ్యముల ద్విపదలోనే రచించినను సోమనాథుఁడు విరివిగాఁ బాటించిన ప్రాసయతిని హరిశ్చంద్రోపాఖ్యానములో నీతఁడు వాడినట్లు కానరాదు. నవనాథచరిత్రమున మాత్రము కొన్ని తావులందు ప్రాసయతులు క్వాచిత్కముగఁ గానఁగును.

"శ్రీరామ పాదుకాస్తవము"—మరింగంటి అప్పల దేశికులు

శ్రీ రంగాచార్య.

కవి విషయము :— శ్రీరామపాదుకాస్తవ మను నీసంస్కృత లఘుకృతికర్త మరింగంటి అప్పలదేశికులు.(ఆచార్యులు)ఈయన ఆంధ్ర భాషా ద్రోహకమూల్యాలంకారములోనగూర్చినసుప్రసిద్ధకవి.పండితుల కాలవాలమైన మరింగంటి కవులలో నొకఁడు. మాకు లభించినంతవఱ కీయనకృతి యొకటే యీ శ్రీరామపాదుకాస్తవము.అన్యరచన లేమైన గలవో తెలియదు.

మరింగంటి కవుల ప్రబంధములతో బాటు లఘుకృతు లెన్నియో అజ్ఞాతముగను అప్రకాశితముగను గలవు. అట్టివానిలో నీ స్తవమొకటి.

చాలాకాలమునుండి మాయింట గలప్రాచీనసంస్కృతాంధ్ర గ్రంథసముదాయమున బడియున్నదీనిని మా తండ్రిగా రుద్ధరించి యుంచినారు. నాకు తెలిసినంతవఱకు దీనిప్రతు లిక రెండు గలవు. అం దొకటి పూజ్యులు డా॥ శ్రీబిరుదురాజు రామరాజుగారివద్దను వేరొకటి శ్రీ మరింగంటి పురుషోత్తమాచార్యులు (సూర్యాపేట) గారివద్దను గలవు.వానితో నాదగ్గర గల యీప్రతిని సరిజూచునవకాశము కలుగ నందులకు విచారించుచున్నాను.

ఆధునిక కాలమున (ఇటీవల) మరింగంటి కవులనుగూర్చి పరిశో ధించిన శ్రీ. బి. రామరాజుగారు ఈస్తవమునుగూర్చి తెలుపకపోవు టచే నా కీయవకాశము లభించినది–సంతసము;

ఈ శ్రీరామపాదుకాస్తవ' రచయిత యైనఅప్పలాచార్యులు నల్ల గొండజిల్లా హుజూరునగర్ తా॥'యాదవాకిళ్ళ'గ్రామవాసి. సుమారు 110సం పూర్వుఁడు.ప్రస్తుతస్తవమున పేర్కొనబడిన 'నృసింహపుర మి'చటికి యనగా 'యాదవాకిళ్ల'కు సమీపమున గలదు. ప్రస్తుత మాగ్రామము సూర్యాపేటతా॥ చెందియున్నది; అచట శ్రీరామాల యము గలదు–చిన్నగుట్ట కలదు. అచటిస్వామినిగూర్చి చెప్పినదే యీ 'శ్రీరామపాదుకాస్తవము.'

ఈ మరింగంటికవులు దేవరకొండ తా॥ కనగల్లునందును. దానికి సమీపమున గలఅనుములయందును (మిర్యాలగూడెం తా) అనుములనుండి వెళ్ళి 'యాద(త)వాకిళ్ళ'యందుస్థిరపడినవారు కొందఱును గలరు. వీరేకాక ఓరుగల్లుమండలమందలి 'మల్లంపల్లి 'యందును. కొంద రున్నటుల తెలియుచున్నది.

ఈ అప్పలదేశికులనుగూర్చి తెలిసికొనుటకు ఎట్టి ఆధారములు లభించుటలేదు-కాని.ఇప్పటికి 180సం॥ పూర్వుఁడైన మరింగంటి వెంకట నరసింహాచార్యు లనుకవివర్యునిచే రచియింపబడిన '[1]గోదావధూటీ పరిణయ మనుప్రబంధకృత్యాదియందు తత్కర్త వారివంశచరిత్రను సమగ్రముగా నొసఁగియున్నాఁడు.అందు అప్పలాచార్యనామధేయులు మువ్వురు గలరు.వారందరును'గోదావధూటిపరిణయ'కర్తకు పూర్వులే పైనచెప్పఁబడిన అప్పలాచార్యత్రయమున నీతనినొక్కనిగా భావింతు మేని 200 సం. పూర్వుఁ డగును; అట్లుగాక తరువాతివాఁడు గావచ్చునేమో !

శ్రీరామరాజుగారు ఒకమారు నాతో ఈ కవి విషయము (స్తవము)నుగూర్చి చెప్పుచు 'ఈతఁడు సుమారు 100సం॥క్రిందివాఁడు గావచ్చును ? అనిరి.

గోదావధూటీ పరిణయమందు పేర్కొనబడిన అప్పలాచార్యులలో నొకఁ డందమా! చాలపూర్వుఁడు. శ్రీరామరాజుగారి యభిప్రాయము ననుసరింతమా!ఎట్టిఆధారము కన్పించుట లేదు.కావున నీరెండు కాలములు సంశయాస్పదములే!

---

1. గోదావధూటీపరిణయము: 1956సం. 'నల్లగొండ మహిళాభక్తసమాజము' వారిచే ముద్రితము.దీనిసంపాదకులు శ్రీ ఆసూరి మరింగంటి శ్రీరంగాచార్యులవారు వీ రిటీవలనే పరమపదించిరి. బహువిధ తాళపత్రగ్రంథసంపాదన మొనరించి-తమ స్వగ్రామ మైన'కనకల్లు'నందు 'తాళపత్రగ్రంథనిలయము'ను నెలకొల్పినారు. వీరి వద్ద నెన్నియో యమూల్యగ్రంథము లుండెడివి.

ఈకవి 'గోదావధూటీపరిణయ'కర్తవంశమునకు చెందినవాఁడు గావచ్చును. ఏలనన పూర్వులనామములు తరువాతివారికి పెట్టుట సంప్రదాయము. అట్లే ఈకవివర్యునకును వీరు పెట్టియుండవచ్చును. ఐనచో గోదావధూటీపరిణయకర్త యైన వేంకటనరసింహాచార్యుల తరువాతివాఁడు నగును. ఆవిధముగ చూచిన ఈ అప్పలదేశికులవారు 110, 115 సం॥ క్రిందివాఁడగును.

ఈతనినిగూర్చి సరియైనయాధారములు లభించువరకు నేను నిర్ణయించుకొనినకాల మనియే విశ్వసించుచున్నాను. దీనినిగూర్చి యెవరైన పరిశోధింతురుగాత!

ఇతనికవిత్వము:-అప్పలాచార్యులశ్లోకములు కొన్నిమాత్రమే లభించినవి. వీరి ఇతరరచన లేమైన గలవో! ఆంధ్రకవితావైశారద్యమున్నదో తెలియదు. కాని ఈలభించినకొద్దిశ్లోకములే అప్పలాచార్యుల కవితారచనప్రతిభకు ప్రతీకములుగా గ్రహింపదగిన ట్లున్నవి. సరస మధురమై, గంగాప్రవాహనిభ మైన వీరిశైలిని పరిశీలించినప్పుడు వీరి ఇతరరచన లేమైన నుండి లభింపకపోయినచో మనదురదృష్టమును నిందించుకొనక తప్పదు; వీరి యీ'(శ్రీ)రామపాదుకాస్తవము'లో లేఖకులమూలముగ వచ్చిన ట్లున్నస్ఖాలిత్యము లున్నవి. వాటిని పండితులు పరిష్కరించెదరుగాక!

కవి ప్రథమశ్లోకములో గురువులకు నమస్కరించి తనవినయ సంపద నావిష్కరించినాఁడు, కాని గురువులపేరేమో తెలుపలేదు; గురునామగ్రహణము సంప్రదాయము కాదుగదా!

ఇఁక వీరికవిత్వమునుగూర్చి చెప్పుటకన్న కవిపేర్కొనిన "మరందకదళీసుధామధురసాల" అనుశ్లోకమే వారివిషయములో యథార్థము చెప్పుచున్నది. వీరికవిత్వమున ప్రౌఢత్వముతోబాటు సరసత్వము కాననగును.

"ఇదం దశరథార్జితం భరతలక్ష్మణాభ్యర్చితం
తపోధనమనోధనం సకలసంపదాం సాధనమ్
నృసింహనగరాన్తికే జయతి రామపాదద్వయం
శిలాముకురబిమ్బితమ్ రహసి సీతయా చుంబితమ్॥"

రామపాదవిశేషణములలో అంతగా వైశిష్ట్యము లేని ఈశ్లోకము చరమ విశేషణములతో ఒకనూత్నశోభను పొంది అద్వితీయమై నిలిచినది; వీరికవితాచాతురి కిది నిదర్శనము; రహసి సీతయా చుంబితమ్" అని అనగల్గుట అప్పలాచార్యులకే చెల్లినది. అందుకే వేరొకచోట రామునికి "క్షమాపుత్ర్యా స్సాక్షాదధరదళమాధుర్యవిదుషే" అని విశేషణము వేయగలిగినారు.

'రామాయ క్షితికన్యకావిహరణారామాయ'
'నమో రామాయాస్తు ప్రతిదిశసమేతాసుర'

అనుశ్లోకములు వీరిసరసమధురధారాళమైనశైలికి నుదాహరణములుగా బేర్కొనవచ్చును.

ఇంకను 'అస్తు స్వస్తి' అన్నశ్లోకము 'సదయే హృదయే' ఇత్యాదులు శబ్దాలంకారములకు నిదర్శనములు.

ఇట్టి వీరిరచన లింకేమైన లభించినచో గీర్వాణసరస్వతి ఇతోఽధికభూషణాలంకృతయై విరాజిల్లగలదు.

కవినిగూర్చియు-తత్కవితారీతినిగూర్చియు నాకు దోచినవిధముగా దెల్పుటయేకాక శ్రీరామపాదుకాస్తవమునుగూడ లభ్యమైనంత వరకు యథాతథముగా నొసంగితిని-ఇందలి లోపములను తెల్పిన కృతజ్ఞతతో స్వీకరింతును.

నావద్ద గల ఈస్తవమును చదివి ప్రకాశమొనరింపు మని ప్రోత్సాహ మొసంగుటయేగాక నాకు ఎంతగనో సాయపడినమిత్రులు సంస్కృతాంధ్రభాషాపారంగతులు నైన శ్రీభాగవతము రామారావుగారికి కృతజ్ఞతలు.

ooooooooooooo

రామలింగేశ్వర శతకము

కీ. శే. వద్దిపర్తి నాగరాజు.

శా. స్నానం స్వీకురు చంద్రశేఖర శివస్వామీ కృపం జూడవే
యానందాంబుజగర్భభక్తవరదా యంచున్ నినున్ వేడ్కతో
సానందంబుగ మ్రొక్కుభక్తులకు నిష్టం బిచ్చి రక్షింపవే
శ్రీనాధాదిమునిత్రయస్తుతపదా శ్రీరామలింగేశ్వరా॥ 48

మ. హర! శుద్ధాచమనంబు నిచ్చెద పురారాతీ కృపాదృష్టిచే
గరుణింపందగు నందు నిన్ను బొగడంగా వానిదుష్కర్మముల్
నురుమై సద్గుణగణ్యుడై నెగడునన్నుం బూజ గావించున
న్నరు నెన్నందర మౌనె దేవతలకైనన్ రామలింగేశ్వరా॥ 49

మ. మధుపర్కం బిదె నీకు నిత్తు ననుచున్ మన్నింపుచున్ భక్తి నీ
కథలన్ వేర్కొనునట్టిమానవుడు నిక్కం బాత్మలో బొంగుచున్
శిధిలీభూతము లైనపాపచయుడై సేవించు నీసన్నిధిన్
శిధిలీభూతిపురత్రయా భవ హరా శ్రీరామలింగేశ్వరా॥ 50

మ. ఘృతమున్ క్షీరములున్ గుడబు దధియున్ గోర్కెన్ వెసంగూర్చి సం
తతమాధ్వీయుత మొప్ప నైదమృతముల్ త్వచ్ఛీర్షమం దాభిషే
కత నొందింపగ గోరుమానవులకున్ కైవల్య మీ విచ్చెదో
శితికంఠా ననుబ్రోచుటల్ కొలదియో శ్రీరామలింగేశ్వరా॥ 51

శా. నీకున్ శుద్ధజలంబు స్నానమునకై నింపొందగా దేరబో
నాకాశంబున నుండుస్వర్ణది మహానందంబుతో నీజట
న్నాకల్పంబుగ దాల్చినాడవు శివానందస్వరూపా మదిం
జేకొమ్మా నను భక్తుగాగ నెపుడున్ శ్రీరామలింగేశ్వరా॥ 52

శా. నీకై వస్త్రము లిచ్చెదన్న మునుపే నీ కంబరంబై దిశల్
బ్రాకెన్ దీర్ఘము లౌచు నొప్పదమకొప్పన్ సచ్చిదానందస్వరూ
పా కల్యాణగుణాభిరామ గిరిచాపా దీనులన్ బ్రోచు నా
నీకారుణ్యరసంబునం దనుపవే శ్రీరామలింగేశ్వరా॥ 53

శా. స్వామీ నీ కిదె యజ్ఞసూత్రమని సత్సంకల్పమున్ జేయగా
నీ మాన్యం డగుమర్త్యు డిందుపిదపన్ దేవేంద్రలోకంబునన్
దా మర్త్యుం దగ వేడ్క గొల్తురట యింద్రాదుల్ భవానీపతీ
నీమాహాత్మ్యము నెన్ని గొల్వదగమా నే శ్రీరామలింగేశ్వరా॥54

శా. శ్రీగంధం బిదె నీకటంచు సురసంసేవ్యా మహాదేవ యో
నాగేంద్రాంచితకుండలా యనుచు సన్మానంబులో డన్ మహా
భాగుం డెవ్వ డొసంగు వానికి సుసంభావ్యంబులై భోగముల్
శ్రీగంగాధర చేరి కొల్చుటకు దా శ్రీరామలింగేశ్వరా॥ 55

మ. దృవ మొప్పంగను నక్షతాఘములు నెంతో వేడ్క యోపార్వతీ
ధవ విశ్వంభర భక్తరక్షణసుధాధామప్రభా శేఖరా
భవ యంచున్ నిను పూజచేయునరులన్ బాపంబులన్ బాపుచున్
శివ నీసేవకు జేసి బ్రోచెదుగదా శ్రీరామలింగేశ్వరా॥ 56

మ. సుమముల్ మంచివిగూర్చి స్నాతుడగుచున్ శుద్ధాత్ముడై వేడ్కతో
సుమనోనందితపాదపద్మ యనుచున్ సూరిస్తుతా యంచు ని
న్ను మనంబందున గూర్చి పూజసలుపన్ దుష్టంబు లౌ బాపవ
ర్గములన్ బాపి సుఖంబు లీ వొసగు దారా రామలింగేశ్వరా॥ 57

శా. ధూపం బిచ్చెద నంచు మర్త్యు డురుసంతోషంబుతో భక్తి ను
ద్దీపింపం గనునంతమాత్రనె మహాదేవా సురుల్ వానికిన్
బ్రాపై స్వర్గసుఖంబు నీవనుమతింపన్ జూతు రెల్లప్పు నీ
శ్రీపాదంబులు నొల్వ మోక్ష మరుదా శ్రీరామలింగేశ్వరా॥ 58

శా. దీపం బొక్కటి గోహవిర్యుతముగా డిల్యంబులో నైన ను
ద్దీపింపం దగ నీదుసన్నిధిని జెందింపగ సమ్మానవుల్
పాపంబుల్ దిగనాడి మర్త్యులకు సంతానంబు కానట్టినీ
శ్రీపాదంబులు గొల్చి మొక్కుమరుగా శ్రీరామలింగేశ్వరా॥59

మ. మధురంబైనసుభక్ష్యముల్ మిగుల సన్మానంబుతో జేసి యా
దధియున్ శర్కర క్షీరముల్ ఘృతము సత్యంతంబుగా గూరలున్
మధువున్ యామ్లరసంబు హైమమగుసత్పాత్రింబునందుంచినీ
కధికప్రీతిని వేడ నిచ్చి దివిజుం డౌ శ్రీరామలింగేశ్వరా॥ 60

శా. దేవా పూగఫలంబు నాగలతికాదీవ్యద్దళంబుల్ సదా
లావౌ ముత్యపుచూర్ణసంయుతముగా లౌల్యత్వమిం పొంద నో
భావాతీత సదాశివా యని నినుం బాటించి దాంబూలమున్
సేశాసక్తి నొసంగ ముక్తి కరుదా శ్రీరామలింగేశ్వరా॥ 61

శా. శ్రీనీహారమహాద్రిజాహృదయరాజీవార్క నీసన్నిధిం
శ్రీనీరాజన మిచ్చునట్టిమనుజుల్ జెన్నొందు నిష్పాపులై
శ్రీ నింపొందుయశం బెసంగుదుది నిన్ జేరున్ భవా సంకరా
శ్రీనారాయణబాణ భక్తవరదా శ్రీరామలింగేశ్వరా॥ 62

శా. నిన్నున్ బూజయొనర్చిమంత్రసుమముల్ నీకిచ్చుమర్త్యుండుసం
పన్నుండై జెలువొందిభక్తజనసన్మాన్యుండునై మిక్కిలిన్
ధన్యుండై తుదినీదుసన్నిధిని తాదాసుండునై యుండుచున్
జెన్నొందంగలవాడుగాభవహరా శ్రీరామలింగేశ్వరా॥ 63

శా. నీకై చేయు బ్రదక్షిణంబు లెవడేనిన్ వానిజన్మంబు ని
శ్శోకంబై గతకల్మషం బయి సదాశుద్ధాత్మతన్ సంతతం
బాకర్ణింపుచు నీదుసత్కథలు దేవా మోక్షసంప్రాప్తుడై
శ్రీకంఠా నుతికెక్కు లోకములలో శ్రీరామలింగేశ్వరా॥ 64

మ. అతిమోదంబుల నీపదాబ్జముల కానందంబుతోడం నమ
స్కృతి గావించినయట్టిమానవునిసుశ్రీయుక్తుగా జూచి స
న్మతితో బ్రోతువు నీవ్నటంచు కడుసన్మానంబుతో మ్రొక్కెదన్
క్షితి నన్ మోదముతోడ బ్రోచుటకునై శ్రీరామలింగేశ్వరా ॥65

మ. క్షితిలోనన్ బరదైవ మెవ్వ రనుచున్ జింతింప మౌనుల్ మహా
ద్భుతలీలన్ ఘనలింగమై దిశలు సంపూర్ణంబుగా నిండి యు
న్నతితో నేనె బరాత్పరుండ ననుచున్ వాచించియున్నట్టిదో
శితికంఠా ననుబ్రోవుమయ్య కరుణన్ శ్రీరామలింగేశ్వరా॥ 66

శా. మేలా నీదగుమంత్రరాజమును సంప్రీతిన్ నరుండెవ్వడై
నా లీలాగతినైన నొక్కపరి దా నాలించి యద్దానికిన్
శ్రీ లెల్లప్పు డొసంగి గాతువట యేరీ సాటి నీవంటిజే
జే లేలోకమునందునైన గలరా శ్రీరామలింగేశ్వరా॥ 67

మ. ధరలో నెవ్వడు నొక్కసారి నిను చిత్తంబందున న్నిల్పి శం
కర భూతేశ్వర దేవదేవ యభవా కారుణ్యపారాన్నిధీ
హర యంచుం బొగడంగ నాతనికి నీ వత్యంత భోగంబు సు
స్థిరమొప్పం దయ నిచ్చి బ్రోచెదుగదా శ్రీరామలింగేశ్వరా॥68

శా. స్వామీ పాపుడ క్రూరకర్ముడ దురాచారుండ మత్తుండ నే
కామక్రోధమదాది యుక్తుడను నన్ గాపాడి రక్షించు నీ
నామంబే జపియింపుచుండెద సదానందంబునన్ మేమరున్
శ్రీమచ్ఛంకర నన్ను బ్రోవగదవే శ్రీరామలింగేశ్వరా॥ 69

శా. పాపుండైనను క్రూరుడైనను సురాపానాదిదుష్టక్రియా
వ్యాపారుండయినన్ హృదబ్జమున ని న్నాపాదితంజేసి చి
ద్రూపా శంకర యంచు గేల్మోగిచి నిన్ రూఢంబుగా గొల్చినన్
శ్రీపంచానన వాని బ్రోచెదుగదా శ్రీరామలింగేశ్వరా॥ 70

శా. స్వామీ శంకర సామదేవ యభవా సర్వేశ్వరా యంచు నీ
నామంబుల్ బఠియింపుచున్ వెస మనోనాళీకమం దెప్పుడున్
నీమంత్రాంచితవర్ణరాజముల నే నెన్నం గటాక్షించవే
సేమం బెప్పుడు గల్గునట్టులుగనో శ్రీరామలింగేశ్వరా॥ 71

దత్తపదములు (3వ సంచికలోనివి)

1. రణము - గుణము - చణము - గణము. (అ)

2. నన - నన - నన - నన. (ఆ)

దత్తపది రచనలు

1. శ్రీ కోగంటి దుర్గామల్లికార్జునకవి

భారతీసమితి—పామఱ్ఱు.

(అ) కం. రణమున కరిగిన పార్థుఁడు
గుణమును సంధించి తనదు కోదండమునన్
చణమును జూపుచు శాత్రవ
గణము పయిన్ వేసె నిశితకాండచయంబున్.

(ఆ) కం. ననశారున నగసీజా
ననదమయంతియు సఖయును ననవనమందున్
ననలం గోయుతఁజదలు
ననలువ హరి యుగ్గడించె నలునిచరిత్రన్.

2. శ్రీ కె. వి. ఎల్. పురుషోత్తం

రంగావారివీధి, యలమంచిలి (విశాఖ జిల్లా.)

(అ) కం. రణమున రిపుభీకరముగ
గుణమును సారించి ధేనుగొని బలలీలా
చణమును జూపెద నే నుర
గణములు మదికౌతుకంబు గడకొని చూడన్.

1. "విద్యాప్రవీణ" శ్రీ పి.వి. చలపతిరావు (సంస్కృత పండితులు)
పరిషత్ హైస్కూలు, పామఱ్ఱు, కృష్ణాజిల్లా.

(అ) కం. రణమున రఘువరుడు ధనుర్
గుణమును సారించి శత్రుకోటి భయంకృత్
చణమున శరమున దానవ
గణమును దునుమాడె దేవగణము నుతింపన్.

(ఆ) కం. వనవిల్తుడు మాధవుతో
వనవోత్సాహము మెరయతినయనుని గెలువన్
వనబోడిని పార్వతిని త
వనవ్యశరము గనుగ్గై కొనందలఁచె మదిన్.

(మరియొక విధము)

(ఆ) చ॥ రణమున రాక్షసేశ్వరుని
రావణు గూల్పదలంచి తా ధను
ర్గుణమును సారెకుం దివిచి
క్రూరనిశాచర శిక్షణక్రియా
చణము శరంబునుం దొడిగి
సర్వసుపర్వ విజేతృసచ్ఛిరో
గణమును గూల్చె రాఘవుడు
కంజగణంబుల దిగ్గజంబునాన్.

4. "విద్వాన్" శ్రీ గున్నేపల్లి అక్షయలింగకవి
జగన్నాథపురము - కాకినాడ (తూ॥ గో॥).

(అ) చ॥ గుణములపోర్వు, దీనజన
కోటికిఁ జెన్నిధి, కర్ణుఁ; డమ్మరు
ద్గణముల లెక్కసేయని య
ఖండ పరాక్రమశాలి, దాతృతా

చణము, మదీయ మిత్రమిటు
స్వర్గతుఁడయ్యె నెపందు పార్థునిన్
రణమునఁ గూల్చునంచుఁ గురు
రాజు తపించె వియోగ వేదనన్

(అ) మ. ననవిల్కానికి జిక్కి రావణుఁడు వి
జ్ఞానమ్ము గోల్పోయి కా
ననమం దొంటిగ నున్న వేళ గుణధ
న్యన్, మాన్య, నంభోరుహా
నన వైదేహిని ముచ్చిలించి చెడియెన్
గామాంధకారమ్మునన్
ననబోండ్లన్ వెతవెట్టు పాతకు లిలన్
నాశంబు గాకుందురే !.

5. "సహస్రావధాని" శ్రీ శ్రీరాం, వీరబ్రహ్మకవి, బందరు.

(అ) కం. చణమే శివభక్తాగ్రణి
గణమున కగునట్టి సకల కౌతుకముల కా
రణమగు నీదృశమైనను
గుణమే స్థానీయమనుచు గుర్తింపఁదగున్.

* "చణము, గుణము" నను పదంబు లోసంగ "చణమే, గుణమే" యని లిఖించుట తగదు—

(ఆ) కం. ననవిల్తువైరి భక్తుఁడ
ననఁగీర్తి వహించినట్టి యర్జునుడను నే
ననయంబు నిన్నుఁగొల్చెద
ననఁ గలదే సంశయింప వనఘా! కృష్ణా!

కృష్ణరాయభారము

శ్రీ కాఖూరి వ్యాసమూర్తి, విజయనగరము.

కృష్ణుని గౌరవులు సగౌరవముగా సభామందిరమునకు గొనిపోయిరి. కౌరవసభాప్రవేశసమయమున గృష్ణుని జూచి కర్ణదుర్యోధనులు తొలఁగంగ జడిసిరి. తత్సమయమున కేతెంచిననారదాదుల కర్ఘ్యపాద్యాదు లగువిధు లాచరించి యందఱు నాసీనులైరి. అపుడు జలదస్వనగంభీరమున దంతదీప్తు లెసగ శ్రీకృష్ణుడు ప్రసంగించెను. జననాథా! నీ వెఱుంగనిది లేదు. అయినను దనవారికి దగవు పరమహితము చెప్పుట తగు నని యిట వచ్చితిని. కౌరవముఖ్యుడవు నీవు. కౌరవపాండవులు క్షీరోదకగతి గలసి యుండునట్లు నడుపుము' అని పలికెను.

చ॥ భరతకులంబు ధర్మమును బాడియు సత్యము బొత్తు బెంపునం
గరుణయు గల్గియుండు ననగా నుతి గన్నది యందు సద్గుణో
త్తరులరు నీవు నీయనుగుదమ్ముడు నీతనయుల్ యశోధురం
ధరశుభశీలు రీ సుచరితక్రమ మిప్పుడు తప్పనేటికిన్.

ఈపద్యమున 'అనగా' అనుదీర్ఘాంత మగుపద ముచ్చారణయం దెంతయేని భావమును బుట్టించుచున్నది. కృష్ణుడు ధృతరాష్ట్రపాండుభూపతుల వఱకు నేకకుటుంబముగా నుత్తమముగా వంశమర్యాద నుద్ఘాటించి పలికి చివరగా 'నీతనయుల్ యశోధురంధరశుభశీలురు' అని లౌకికముగా బ్రసంగించినాడు. ఇం దితరవిశేషము లేమియు దడవక కేవలము యశోధురంధరత్వమునుమాత్రమే ప్రసంగించుట సాభిప్రాయ మైనది. ఈమాట కౌరవపాండవు లిరువురకు వర్తించు సాగసైనమాటగా జతపడి యున్నది. అమాంత మాజతను విడదీసి పలుకువాడై – అట్లుపలుకుటయే యుప్పు డవసరముగాన వెంటనే 'ఈసుచరితక్రమ మిప్పుడు తప్పనేటికిన్' అనిపలికి కౌరవులను విమర్శించువాడగుచున్నాడు. ఒక్కటిగా నుండినది విడదీయదగునా? విడదీసిన హెచ్చుతగ్గులు కానవగునుగదా యనునభిప్రాయము లిందు సూచించినాడు. కౌరవులు దుర్నయములు గావించినవా రయినను పాండవులతో జేరి

యుండినంతవఱకు సుచరిత్రమే వర్తించి యుండగలదు. ఎంతగా విషమించియుండినను నేకీభావమున నాకులగాంభీర్య మెప్పటియట్లే నిలిచి యుండగలదుకదా యను చిత్రమైనసమర్థనమును గృష్ణుడీకులప్రశంస యందే సాధించినాడు. 'ఈవంశంబున కెల్ల నీవ కుదు రిం దెవ్వారిచందంబు లెట్లై వర్తిల్లిన గీడు మేలు దుది నీయం దొందెడున్' అని కృష్ణుడనినాడు. కౌరవు లుండునంతవఱకు ధృతరాష్ట్రుడు కీడు నొందుచున్నాడు.ఆపిమ్మట నె యతడు మేలునొందు వాడగును.ఈమాటకృష్ణుడు చిత్రముగా సూచించి పలికినాడు.'సద్భావం బారసి లోనిపొత్తు వెలివృత్తంబున్ జనస్తుత్యముల్ గాంవింపందగు నీకునెవ్విధమునన్'అనినాడు. ఇందులోని'లోనిపొత్తు వెలివృత్తము'అనునది ప్రోత్సాహసమర్థన మగు మాట యగును. కృష్ణునిచే పలుకబడి సాధుపూతగా నందగించుచున్నది. 'కౌరవ్యవంశాగ్రణీ' అని కృష్ణుడివ్వాడు ధృతరాష్ట్రుని సంబోధించుట సాభిప్రాయముగా నున్నది.

చ॥ వినుము సుయోధనాదు లగువీరు సధర్ములుగాక కార్యము
ల్గొనక మహార్థసిద్ధియెడలుం దను కెట్లన కన్వయంబు వ
ర్తన మిది గాదునాక జెడిదంపుదనంబున బంధుకోటికిన్
మనసులు నొవ్వగా నవగుణంబులకుం బయిలోడ దేమియున్

ఉ॥ కౌరవపాండవుల్ తెఱగు గ్గైకొని శాంతత బొందియున్కి మే
లాగయ నాకు నీకు గులమంతకు నీనృపకోటి కుర్వికిం
బోరితమైన నింతకును బుట్టుమహాపద గావునన్ ధరి
త్రీరమణాగ్రగణ్య గణుతించి యవశ్యము బొం దొనర్పవే.

ఆనాటివఱకు పాండవులమూలముగా నావంశమున కన్వర్తించి యున్నఘనతను సూచించుచు గృష్ణుడంతటివంశములో బుట్టినకౌరవుల యవగుణంబులను బిమ్మట తడవినాడు.కావుననే యిది ధృతరాష్ట్రుని దలంపునకు దేగోరి కృష్ణుడు 'వినుము' అని ప్రారంభించి "సుయోధ

నాడు లగుపీఁకు” అని నిర్దేశించి “బంధుకోటికిన్ మనసులు నొవ్వఁగా ననగుణంబులకుం బుయిలోడ రేమియున్” అని చివరిమాటలు నిశితముగా బలికినాడు.భరతకులము లోకారాధ్యమైనది. లోకపాలకమైనది.కావున వారికి అంతఃకలహము పనికిరాదు. వారిపొందు విశ్వశ్రేయ మైనది. దీనినే కృష్ణుడు వరుసగా నిందు వివరించినాడు.“కౌరవపాండవుల్ తెఱగు గైకొని శాంతత బొంది యున్కి—మే లారయ నాకు’ అని ముందుగా గృష్ణు డనినాడు.కృష్ణుని విశ్వశాంతి నిది సార మొందించుచున్నది.పిమ్మట వరుసగా“నీకు కులమంతకు నీనృపకోటి కుర్వికిన్” అనినాడు.కావున విశ్వశాంతికై వారు పొం దొందుట విశ్వకళ్యాణమని యిందు గృష్ణుడు నిరూపించినాడు.అట్లుగాక పోరితమైన గలుగనున్న ఘోరమును బిమ్మట జేర్కొనినాడు.“ఇంతకును బుట్టుమహాపద” అనుమాట లోకక్షయమును అందలితీవ్రతను నెదుట నిలుపుచున్నది.“కావునన్” —ఇంతటివైపరీత్య మేర్పడనున్నది గావున నది వల దనువాడై కృష్ణుడు ధృతరాష్ట్రుని “ధరిత్రీరమణాగ్రగణ్యా” అని సంబోధించినాడు. ఈసంబోధన మెంతటిసాధుమార్గమునో సాధించుచున్నది.ఇందలి “రమణ” అనుమాటయే సమర్థమైనది. పిమ్మట నున్న “అగ్ర-గణ్య”అనునవి పరమసమర్థములై యున్నవి. “గణుతించి”అనునదిఆధరిత్రీరమణాగ్రగణ్యు డగుధృతరాష్ట్రుడు తనపరమోదారహృదయమున నీమేలును గణుతింపదగువాడు అని తెల్లముచేయుచున్నది. ‘అవశ్యము పొం దొనర్పవే’ అనినాడు కృష్ణుడు. “అవశ్యము” అనునది కృష్ణు డాధృతరాష్ట్రు నిందులకై చేయనున్న బలవంతము నుదారముగా స్పష్టము గావించుచున్నది. “పొందొనర్పవే” అనునది ఉదారు డగు కృష్ణుడు ఉదారు డగుధృతరాష్ట్రుని నుదారముగా బ్రార్థించి పలుకుట నుదారముగా సమర్థించుచున్నది. ధరిత్రీరమణాగ్రగణ్యు డగుధృతరాష్ట్రుడు గణనీయకార్యాచరణ బాధ్యు డని ఫలితార్థము.ప్రపంచము

బాగోగు లాతనియం దపుడు నిలిచియున్నవి. అత డెంతేని నిదానించి ప్రవర్తింపదగువా డని చూపి చెప్పిన ట్లయినది.

తే॥ నీకు వలసినగీర్పంగ నేరవచ్చు
నధిప తెఱఁగు నీవశమున యదియ కాన
నీకు వీరల దేర్చుట నెదియ కాదె
సిద్ధమెవ్వారి దెలివొంద జేయ నేర్తు.

నిండుహృదయమున దలపెట్టినధృతరాష్ట్రు డింతయు జేయూర్పద గువా డని కృష్ణు డిందు తెల్లము గావించినాడు. పాండవులు తండ్రిని (ధృతరాష్ట్రు)ననుసరించుచున్నవారే. నయమున, భయమున దనపుత్రు లనుసరిచేయవలసినయవసరమే యాతనియందు (ధృతరాష్ట్రునందు)గల దని కృష్ణుడు తెల్పుచున్నాడు. అతనితలపైననే యధారపడి సమస్త మేర్పడియున్న దని నిపుణ మొనర్చినాడు. ధృతరాష్ట్రుడు తలంచిన నిది తీరగలదు. అది యాతనికి వశమందున్నవిషయమే. అది సిద్ధమే యని యిందు గృష్ణుడు బహుముఖముల నిరూపించి పలికినాడు. కృష్ణుడు 'అధిప' అని సంబోధించి 'తెఱఁగు నీవశమున యదియ కాన' అని పలుకుట, "నీకు వీరల దేర్చుట నెఱియ కాదె" అని నిర్ధారించి "సిద్ధ మెవ్వారి దెలివొంద జేయ నేర్తు" అనిపలుకుటయు సాభిప్రాయమైనది. కార్యము ధృతరాష్ట్రునందే యేర్పడియున్న దని యిది సూటి గావిం చుచున్నది. అతనికి వలసిన నది వారి బాగుగా నేర్పడిన దగును. ధృత రాష్ట్రునకు గాదగుచో గౌరవులందు బాగుగా నేర్పడును.) అట్లుగాక యాతనికి వేఱుగా వలసిన(ధృతరాష్ట్రు డట్లు గానైన నది కీడుగా నేర్ప డును.) కృష్ణు డీతీరున విచిత్రసంభాషణము గావించి ధర్మానుకూలమున నున్నపాండవప్రవృత్తిని ధృతరాష్ట్రునం దెక్కించువాడైనాడు. ఇచ్చట "వలసిన" అనుమాట తలమానికముగా నున్నది. అత డట్లు తెలివొంది తనయందు బట్టించుకొనినవా డయిన మంచిదగును. "సిద్ధ మెవ్వారి

నాడు లగుదీరు" అని నిర్దేశించి "బంధుకోటికిన్ మనసులు నొవ్వగా ననగుణంబులకుం బుయిలోడ రేమియున్" అని చివరిమాటలు నిశితముగా బలికినాడు.భరతకులము లోకారాధ్యమైనది. లోకపాలకమైనది.కావున వారికి అంతఃకలహము పనికిరాదు. వారిపొందు విశ్వశ్రేయ మైనది. దీనినే కృష్ణుడు వరుసగా నిందు వివరించినాడు."కౌరవపాండవుల్ తెఱగు గైకొని శాంతత బొంది యున్కి మే లారయ నాకు' అని ముందుగా గృష్ణు డనినాడు.కృష్ణుని విశ్వశాంతి నిది సార మొందించుచున్నది.పిమ్మట వరుసగా"నీకు కులమంతకు నీనృపకోటి కుర్వికిన్" అనినాడు.కావున విశ్వశాంతికై వారు పొం దొందుట విశ్వకళ్యాణమని యిందు గృష్ణుడు నిరూపించినాడు.అట్లుగాక పోరితమైన గలుగనున్న ఘోరమును బిమ్మట జేర్కొనినాడు."ఇంతకును బుట్టుమహాపద" అనుమాట లోకక్షయమును అందలితీవ్రతను నెదుట నిలుపుచున్నది."కావునన్"—ఇంతటి వైపరీత్య మేర్పడనున్నది గావున నది వల దనువాడై కృష్ణుడు ధృతరాష్ట్రుని "ధరిత్రీరమణాగ్రగణ్యా" అని సంబోధించినాడు. ఈసంబోధన మెంతటిసాధుమార్గమునో సాధించుచున్నది.ఇందలి "రమణ" అనుమాటయే సమగ్రమైనది. పిమ్మట నున్న "అగ్ర-గణ్యా"అనునవి పరమసమర్థములై యున్నవి. "గణుతించి"అనునదిఆధరిత్రీరమణాగ్రగణ్యు డగుధృతరాష్ట్రుడు తనపరమోదారహృదయమున నీమేలును గణుతింపదగువాడు అని తెల్లముచేయుచున్నది. 'అవశ్యము పొం దొనర్పవే' అనినాడు కృష్ణుడు. "అవశ్యము" అనునది కృష్ణు డాధృతరాష్ట్రు నిందులకై చేయనున్న బలవంతము నుదారముగా స్పష్టము గావించుచున్నది. "పొందొనర్పవే" అనునది ఉదారు డగు కృష్ణుడు ఉదారు డగుధృతరాష్ట్రుని నుదారముగా బ్రార్థించి పలుకుట నుదారముగా సమర్థించుచున్నది. ధరిత్రీరమణాగ్రగణ్యు డగుధృతరాష్ట్రుడు గణనీయకార్యాచరణ బాధ్యు డని ఫలితార్థము.ప్రపంచము

బాగోగు లాతనియం దపుడు నిలిచియున్నవి. అత డెంతేని నిదానించి ప్రవర్తింపదగువా డని చూపి చెప్పిన ట్లయినది.

తే॥ నీకు వలసినగీర్పంగ నేరవచ్చు
నధిప తెలుగు నీవశమున యదియ కాన
నీకు వీరల దేర్చుట నెదియ కాదె
సిద్ధమెవ్వారి దెలివొంద జేయు నేర్తు.

నిండుహృదయమున దలపెట్టినధృతరాష్ట్రు డింతయు జేకూర్పదగువా డని కృష్ణు డిందు తెల్లము గావించినాడు.పాండవులు తండ్రిని (ధృతరాష్ట్రు)ననుసరించుచున్నవారే. నయమున, భయమున దనపుత్రు లనుసరిచేయవలసినయవసరమే యాతనియందు (ధృతరాష్ట్రునందు)గల దని కృష్ణుడు తెల్పుచున్నాడు.ఆతనితలపైననే యధారపడి సమస్త మేర్పడియున్న దని నిపుణ మొనర్చినాడు.ధృతరాష్ట్రుడు తలంచిన నిది తీరగలదు. అది యాతనికి వశమందున్న విషయమే.అది సిద్ధమే యని యిందు గృష్ణుడు బహుముఖముల నిరూపించి పలికినాడు.కృష్ణుడు 'అధిప' అని సంబోధించి 'తెలుగు నీవశమున యదియ కాన' అని పలుకుట, "నీకు వీరల దేర్చుట నెఱియ కాదె" అని నిర్ధారించి "సిద్ధ మెవ్వారి దెలివొంద జేయనేర్తు" అనిపలుకుటయు సాభిప్రాయమైనది. కార్యము ధృతరాష్ట్రునందే యేర్పడియున్న దని యిది సూటి గావించుచున్నది.అతనికి వలసిన నది వారి బాగుగా నేర్పడిన దగును. ధృతరాష్ట్రునకు గాదగుచో గౌరవులందు బాగుగా నేర్పడును.)అట్లుగాక యాతనికి వేఱుగా వలసిన(ధృతరాష్ట్రు) డట్లు గానైన నది కీడుగా నేర్పడును.)కృష్ణు డీతీరున విచిత్రసంభాషణము గావించి ధర్మానుకూలమున నున్నపాండవప్రవృత్తిని ధృతరాష్ట్రునం దెక్కించువా డైనాడు.ఇచ్చట "వలసిన" అనుమాట తలమానికముగా నున్నది.అత డట్లు తెలివొంది తనయందు బట్టించుకొనినవా డయిన మంచిదగును. "సిద్ధ మెవ్వారి

దెలివొందజేయునేర్తు' అనునది కౌరవులందే సాటియైయున్నమేల్మిని మెఱయించుచున్నది. "నీకు వలసిన దీర్పంగ నేరనచ్చు" అనుమొదటి మాట, "సిద్ధ మెవ్వారి దెలివొంద జేయునేర్తు" అను చివరిమాట ధృతరాష్ట్రుడు బాధ్యు డగుటో, అబాధ్యుడగుటో యది యాతనియందే నిల్చిన దగుచున్నది. అందఱ దెలివొంద జేయదగువాడు ధృతరాష్ట్రు డనియు నందు మాట యేర్పడియున్నది. ఈ పద్యమందలి "సిద్ధము" అనుమాట తలమానికముగా నున్నది.

ఉ॥ అందు వృకోదరార్జునుల నాహవరంగమునందు మీఱువా
రెందఱొ యెన్నుమా యిచట నీగురుభీష్ముల గేణిసేయువా
రెందఱొ వారు వీరు నని నీల్గుటకంటె భవద్విధేయులై
యుందఱు గూడుటొప్పు హృదయంబున శాంతి యొనర్పు
మెమ్మెయిన్.

ఉభయపక్షములందు నీడుదీడుని ఘనయోధు లున్నారనిపలుకువాడై కృష్ణుడు సాభిప్రాయ మగువచనములు పలుకుచున్నాడు. ధర్మజుడు కృష్ణుని గౌరవులందరికి బంపునపుడు "మనమున బక్షపాతగతి మానెద మానుము" అని పలికియున్నాడు. మానరాని దానిని మానుకొనుపలు కిపుడు కృష్ణు డాడుచున్నా డని సారస్యము. ఈమాటలు నిష్పక్షపాతమును, ధర్మముగా బాండవపక్షపాతమును సమర్థించునవి యగుచున్నవి. "అం దున్న భీమార్జునులను, మీఱువా రెందఱొ యెన్నుమా యిచట" అని కృష్ణుడు స్పష్టముగా బలికినాడు. భీమార్జునులు మీఱరానివారే యని యిది విచిత్రముగా సమర్థించుచున్నది. పాండవబలసంపదనుగూర్చి యిట్లు స్పష్టముగా బలికి వారిని మీఱువారు కౌరవులందు లేరని కృష్ణుడు స్పష్టము గావించాడు. పిమ్మట 'కౌరవబలమునుగూర్చి' 'నీగురుభీష్ముల గేణిసేయువా రెందఱు' అనిపలికినాడు. 'ఎన్నుమా యచట' అని యిక్కడ లేకుండుట దొడ్డతాత్పర్యముగా నున్నది. కానినీరిని గ్రేణిసేయువా రెందఱొ పాండవబలసంపదయందు గల రని యంత

ర్యాతముగా నిర్దేశించిన ట్లగుచున్నది. 'క్రేణి సేయువారు' అనుమాటయు బరిహాసాస్పదముగా నేర్పడుట విచిత్రముగా నున్నది. అల్పవిషయముగా భీష్ముని బడవేయువాడు శాంతనవాంతకుఁడు శిఖండి, ద్రోణ హంత ధృష్టద్యుమ్నుడు పాండవపక్షమం దుండుట నిందు కృష్ణుడు చిత్రముగా సూచించినాడు. కృష్ణు డిట్లు నిదానించి పలికి ప్రసంగము సమాంతముగ నుభయపక్షములకు సరిదాక జేయువా డగుచు 'వారు వీరు నని నీల్గుట కంటె భవద్విధేయులై యుందఱు గూడుటొప్పు' అని యెత్తికొనినాడు. 'భవద్బలంబుకై యుందఱు గూడు టొప్పదె జనాధిప శాంతియొనర్ప మెమ్మెయిన్' అనుపాఠాంతర మిచ్చట గలదు. 'శాంతి యొనర్ప మెమ్మెయిన్' అని యీపద్య మంతముగావించినాడు తిక్కన. ఇందు గృష్ణునకు బాండవపక్షపాత మున్నటుల ధ్వనించుచున్నది. భీష్మాదులను (వారికొలదులను) విమర్శించి పలికిన ట్లయినది. కాని యీప్రసంగము ధర్మరూపము యదార్థవిషయమై యొప్పియుండినందున పాండవులం దే యల్లు మాటాడుచుండినను పాండవపక్షపాతమె మానిన ట్లగుచున్నది. భీష్మాదులను విమర్శించినను సజ్జను లగుభీష్మాదులబుద్ధికి వచ్చినపల్కగు చున్నది. ధర్మజుడు పల్కినంత మేరకు (3 ఆశ్వా 3 పద్య) కృష్ణుడు పర మోచితముగా గార్యవచనములు పలుకుచున్నా డని యిది నిర్ధారించు చున్నది.

తే॥ జగతి గలజనపతులు నీచరణపీఠ
మర్థిగొలువ సముద్రవేలాకృతోర్వి
యెల్ల నేలుట యొప్పదే తల్లి ప్రజల
యెడ నిరోధంబు వాటించు టెంత మేలు.

ఇచ్చోట కృష్ణుడు జగమునంతయు జిత్రించుచున్నాడు. బహు ముఖములుగా దాని నెదుట నిలుపుచు గార్యజగతి గల్గించుచున్నాడు 'జనపతులు' అనిన చాలును. అట్లుగాక 'జగతి గల జనపతు' అని

వివరణముగా బలికినాడు. ఇది స్పష్టీకరణ మగుపలుకై యున్నది. 'సముద్రవేలాకృతోర్వి' అనిననే చాలును. 'ఆవృత' అనుమాటతోడనే స్పష్టీకరణ మైనదగును. 'సముద్రవేలావృతోర్వి యెల్ల' అని సాగించి పలుకుట మఱియు 'స్పష్టీకరణమై యున్నది. ఈసమాసము సముద్రతరంగము లట్లును, ప్రవాహరూపముగను నేర్పడియుండుట రసవంతముగా నున్నది.

కం. నరనాథ నీ వుపేక్షా పరుడ వయిన కౌరవులక పాండవులక కా
దరయగ భూప్రజకెల్లను దురితం బొనరించునట్లు తుది గీడుసుమీ.

'నీ వుపేక్ష చేయువలదు.' అని పలుకక కృష్ణుడు 'నీ వుపేక్షాపరుడ వయిన' అని సాభిప్రాయముగా బలికినాడు. పెద్దవాడగునాతనిని (ధృతరాష్ట్రునిగూర్చి) గౌరవముగా మాటాడిన దగుచు నిది యాధృతరాష్ట్రుని స్వభావము నంతయు వెల్లడించుచున్నది. అతడుపేక్షాపరుడయిన నేర్పడువిషమపరిస్థితి నంతయు గృష్ణుడి ట్లెదుట నిలిపినాడు. 'కౌరవులక పాండవులక కా దరయగ భూప్రజకెల్లను' అనినాడు. కౌరవపాండవులనిం దెదురెదురుగను. సన్నిహితముగను గూర్చుట సాభిప్రాయమైనది. వారి కలహము లోకక్షయకారకము. వారిపొందు లోకహితకారికము అని యిందు సాధించుచున్నాడు. ధృతరాష్ట్రు డుపేక్షాపరుడయిన కౌరవులకు పాండవులకుమాత్రమే కాక భూప్రజకెల్లను దురితమొనర్చినట్లే యగు ననినాడు. అంత పెద్దపాప మది యని యనినాడు. కాగా తుది కీడయినదానియందు బ్రవర్తింపక యాతడుచితముగ బ్రవర్తింపదగియున్న దనినాడు. ఉభయులకు గుదురుగాన నాతడు (ఆధృతరాష్ట్రుడు) చక్కనైనచో పాండవులే కౌరవులను సరిదిద్ది లోకశాంతి గల్గింపగలవా రని యిందు ధ్వనింపజేసినాడు. 'భూప్రజ' అనిననే చాలును. దాని నింకను విరివిజేయుచు 'భూప్రజకెల్లను' అని పొడిగించి పలికినాడు. ధృతరాష్ట్రుని నిలువరించువాడుగా గృష్ణుడీమాటలు పలికినాడు.

'భూపప్రజకెల్లను దుఃఖితం బొనరించినట్ల తుదిగీడుసుమీ' అనినాడు. 'తుది గీడుసుమీ' అనుదానిలోని 'సుమీ' అనుమాట ధృతరాష్ట్రునిబుద్ధి కెక్కించునెక్కుడుమాటగా నేర్పడియున్నది.

కం. కౌరవపాండవులం దె వ్వారలకుం జాలనొవ్వు వచ్చిన మేలు
ర్వీరమణ చిత్తమున నెట్లారయుమా నీకు దుఃఖ మగు నెట్లైనన్.

'చాలనొవ్వు వచ్చిన'అనునది కలుగనున్నఘోర పరిస్థితిని దెల్పుచున్నది. మఱియు వంశోన్నతినిగూడ నిదానింపజేయుచున్నది. 'మేలు' అనుమాటతో సందర్భము నదిమిపట్టి కృష్ణుడు సాభిప్రాయ మైనప్రసంగమును బిమ్మట సాగించినాడు. 'ఉర్వీరమణ' అని ధృతరాష్ట్రుని సంబోధించినాడు. ఇంతలి 'రమణ'అనుపదము కృష్ణునివాగ్రీతిని తెల్ల మొనర్చుచున్నది. 'మే లుర్వీరమణ' అనుసంధిమాటలు రసవంతముగానున్నవి. 'కౌరవపాండవులం దెవ్వారలకుం జాల నొవ్వువచ్చిన మే లుర్వీరమణ చిత్తమున నెట్లారయుమా'అని పలికి కృష్ణుడు పరిస్థితిని నెదురు చూపించువా డగుచున్నాడు. 'నీకు దుఃఖ మగు నెట్లయినన్' అని చివరగా బలికి ఉభయులకు గుదురైనధృతరాష్ట్రుని సరిగ దెల్పువా డయినాడు.

ఉ॥ వీరును వారు బండితులు విక్రమవంతులు బాహుగర్వదు
ర్వారులు లోని రిత్తబవరంబున నాఱడి బూనబోవ నె
ట్లూరక యుండవచ్చు కడు నొప్పెడుమేనులు వాడి కైదువుల్
గూరగ నాటినం బుడమి గూలుట కక్కట యోర్వవచ్చునే!

ఆ॥ అట్లు గాకయుండ నీరెండు దెఱగుల వారి గాచికొనుము వసుమతీశ!
నీదుప్రాభవంబు నీతియు శాంతియు నిఖిలజనులు బొగడునట్లుగాగ

కృష్ణు డిందు 'వారును వీరు' అనక 'వీరును వారు' అని పలుకుట పరమలౌకికమై యున్నది. వ్యవహారదక్షమై యున్నది. 'లోనిరిత్త

బవగంబున' అనునది కార్యస్వరూపమును జక్కగా నెదుట నిలుపుచున్నది. కార్యమా బెండయినది. వారా చేవగల్గినవా రని యభిప్రాయమును గల్గించి కృష్ణుడు 'ఓర్వవచ్చునే కాచికొనుము' అని విశేషాకారముగా బలికినాడు. ఈమాటలు వంశోన్నతిమూలచ్ఛేదమును, వంశోన్నతిపరిరక్షణమును సమగ్రతిగా వెల్లడించుచున్నది. యోగ్యత నిలుపుకొని యఖిలజనులభాగత్త నొందదగువాడు ధృతరాష్ట్రు డని యిగదు గృష్ణుడు చిత్రించినాడు. కృష్ణు డింతవఱకు దాను జెప్పదగుతీరును ముచ్చటించి యింక పాండవులరీతిని (తీరును) వ్యక్తీకరించువా డగుచు బ్రసంగ మారంభించినాడు.

తే॥ పాండవులు తండ్రిసచ్చినప్రజలు వారి
నరసి ప్రోచితి శైశవ మాదిగాగ
నడుమ నిష్కారణము దిగవిడువదగునె
పార మొందగ రక్షింపు గారవమున.

వ॥ పాండుకుమారులు నీకుం బరమభక్తిం బ్రణమిల్లి యుండఱు నొక్కమాటగా నీతో జెప్పుమని నాకుం జెప్పినవిధంబు వినుము. తప పంపునం బండ్రెండువత్సరంబులు వనంబున వసియించితిమి. పదుమూడగునేడు జనపదంబున నజ్ఞాతవాసంబునుం జరిపితిమి. మాతండ్రిసమయంబు పరిపాలించి యే మర్ధరాజ్యం బెట్లునుం బడయుద మని కృతనిశ్చయులమై పడితిమి. తల్లియు దండ్రియు నెల్లచుట్టంబులు నేలుగడయును మాకు దానమావలన నేరిమి గల్గినం గినిసి యిట్లుగా దట్లని చక్కంబెట్టునది. తన గలపదివేలేండ్లకుం దన్నకాని మఱి యెఱుంగ మెట్టివారమైననుమమ్మును దుర్యోధనాదులనుం దలంపరు. తనయందు బెఱుంగు గల్గిన నెవ్వరు నొఱగాకున్నను గులంబుపాడి సెడక చెల్లునని రని పలికి మఱియు నిట్లనియె.

ఉ॥ సారపుధర్మమున్ విమలసత్యము బాపముచేత బొంకుచే
బారము బొందలేక చెడబాఱినదైనయవస్థ దక్షు లె
వ్వార లుపేక్షసేసి రది వారలచేటగుగాని ధర్మని
స్తారకమయ్యు సత్యశుభదాయక మయ్యును దైవ ముండెడున్

వ॥ అని యీసభ్యులకుం జెప్పుమనిరి. నీవును సభాసదు లైన రాజులు నేమనియెద రనుం డేను ధర్మంబును నీతిని మున్నిడుకొని మనోవాక్ప్రకారంబు లేకరూపం బైనసత్యంబకా జెప్పితి నిత్తెఱంగు మీకు మేలు. క్రోధమానమత్సరంబులు విడిచి యిట్లు సేయుండు.

తండ్రిలేనివా రగుపాండవులను నరసి శైశవమాదిగా బ్రోచి యిప్పుడు— నడుమధ్యలో నిష్కారణముగ దిగవిడుచుట— ఘోరమైనది. పెద్దదగా యగుచున్నది. కృష్ణు డిట్లు ధృతరాష్ట్రునం దేర్పడిన పక్షపాతవృత్తిని అందలి యకృత్యమును నెదుటబెట్టి, దిగవిడువ దగునే అనుమాటతో దాని నంతయు గప్పిపుచ్చుచున్నాడు. ఈమాట విషయగ్రహణలాఘవ మగుచున్నది. ధృతరాష్ట్రుని విమర్శించునదిగను, ఆతనిస్థానమును సరిపెట్టునదిగను నుభయతః నీమాట సమర్థ మగుచున్నది. కావున నే 'పార మొందంగ రక్షింపు గారవమున' అనినాడు. పాండవుల విహితవిధానమును వివరింపుచు 'పాండుకుమారులు నీకుం బరమభక్తిం బ్రణమిల్లి యందఱు నొక్కమాటగా నీతో జెప్పుమని నాకుం జెప్పిన విధము వినుము' అనినాడు. కృష్ణుడు పాండవప్రసంగమున నేర్పడిన విధమును తనమాటగా జతగూర్చి యిపుడు పలుకుచున్నాడు. 'మాతండ్రిసమయంబు — అరణ్యాజ్ఞాతవాసములు పాలించి యే మర్ధరాజ్యం బెట్టునుం బడయుద మని కృతనిశ్చయులమై పడితిమి.' అని పాండవులు పలికినా రని కృష్ణు డనినాడు. కృష్ణు డెట్లు పాండవులయొక్క ధృతరాష్ట్రానుసరణమును, పాండవుల నిశ్చయమును నుదారముగా జూపించి ధృతరాష్ట్రునకు పాండవులు వివరించిన స్వకార్యవిధానమును తెల్ల మొనర్చినాడు. ఇంక పాండవులు కౌరవసభికులనుగూర్చి ప్రసంగించిన

తీరును వివరించుచు గృష్ణుకు 'సారపుధర్మము, విమలసత్యము జయ రూపమైన వని తనయందు నెలకొనియున్నట్లుగా బాండవులు పలికి రనినాడు. 'దక్షు లెవ్వార లుపేక్షసేసి రది వారల చేటగుగాని' అని పలికి పాండవుల నెదిరించిన గల్గనున్న పెద్దచేటును సూచించినాడు. పాండవపరిగముతీరు నిట్లుగా కృష్ణుడు వివరించి ఫలరూప మగుదైవ గతినిగూర్చిన పాండవులవివరణమును దెల్పినాడు.'ధర్మనిస్తారక మయ్యు సత్యశుభదాయక మయ్యును దైవ ముండెడున్' అనినాడు. కృష్ణు డి ట్లుగా సామాద్యుపాయములు ప్రయోగించి భరతవంశమం దున్నయు న్నతిని, పాండవుల సమర్థతను, ధృతరాష్ట్రుని కార్యభారమును దెల్పి నాడు. ధృతరాష్ట్రు డుపేక్షాపరుడు గాని నాడు త్తరక్షణమున నేర్పడ నున్న లోకశాంతిని బ్రిస్ఫుటము గావించినాడు. అట్లు జరుగనినాడు (ధృతరాష్ట్రు డుపేక్షచేయుట, సభికులు పలురీతులుగా నుండుట గల్గి ననాడు) ధర్మనీతిపథములదొక్క ఊతను గృష్ణుడు పరీశీలించినాడు. ఇందలి 'ఉపేక్షాపరుడు' అనునది ధృతరాష్ట్రునందలిమంచిని చెడ్డను - ఈరెండిటిని నెక్కుడుగా నిరూపించుచున్నది. చేరికతో గూడినఅదవు మాటలు కృష్ణుడు పలికినాడు. 'ఏమనియెద రనుండు ఏను ధర్మంబును నీతిని మున్నిడికొని మనోవాక్ప్రకారంబు లేకరూపం బైనసత్యంబకా జెప్పితి నిత్తెఱుంగు మీకు మేలు. క్రోధమానమత్సరంబులు విడిచి యిట్లు చేయుడు' అని కృష్ణు డనినాడు.

ఆ. పాండవులకు దగినపాలు మేదిని బంచి
యిచ్చుకంటె గార్య మెద్ది గలదు
ధర్మమెద్ది సముచితంబగువిధమెద్ది
శక్యమెద్ది చెపుడ కార్యవిదులు

'శక్యమెద్ది చెపుడ కార్యవిదులు' అనుమాటలు కృష్ణు డెంతని శ్చయిచ్చిగా గార్యము నెదుట నుంచినది వ్యక్తీకరించుచున్నది. 'చెప్పుడు'

అని కాక 'చెప్పుడ' అని యిక్కడ గలదు. ఇది ప్రత్యుత్తర రాహిత్యమును నిర్ధారించుచున్నది. కృష్ణుడు పిమ్మట 'మహారాజా' అని ధృతరాష్ట్రుని సంబోధించినాడు. ఇది గౌరవమును జూపుచున్నది. మఱియు నిలవరించునదియు నగుచున్నది. పాండవులఘనతను, కౌరవులచెడు తెరువును విశేషాకారమున నెదుట నుంచనెంచి భూపతులెల్ల దెలియంగ, సజ్జనకోటికి బుద్ధికి రాదగినరీతిగా గృష్ణు డిట్లుపలికెను.

కం. ఎఱుగవె యజాతశత్రుని
నెఱియును ధర్మంబు సత్యనిష్ఠయు మిము నె
త్తెఱగున ననువర్తించెనొ
యెఱుగనె తగుచేవ గలుగ టెఱుగవె యధిపా

వ॥ నీ వెఱుంగు దైనను జెప్పెద వినుమింద్రప్రస్థపురంబుననుండి పాండవాగ్రజుండు నీకుం బెంపునుం బేరునుం జేయగోరి

ధర్మజునందలి నీతి, ధర్మము, సత్యనిష్ఠ నీవెఱుగవా అని కృష్ణుడు పలికి 'మిము నెత్తెఱగున ననువర్తించెను యెఱుగవె' అని ప్రత్యేకముగా బలికినాడు. కౌరవులకు మేలు గూర్చునదిగా నంతయు నొప్పియున్నదిసుమా యనురూపము నిందువలన జూపించినాడు. 'తగు చేవ గలుగు టెఱుగనె' అనునది బహుముఖముగా నర్థమగుచున్నది. పాండవులచేవ దెబ్బతీయుటకు వంశోన్నతి నిలుపుటకు పరమసమర్థమై నదని యుభయతః దానిని నిలిపి కృష్ణుడు ప్రసంగించినాడు. 'అధిపా' అనుపద్యాంతమందలి సంబోధన ముచితముగా నున్నది. 'నీ వెఱుంగు దైనను జెప్పెద వినుము.' అని కృష్ణుడు పలుకుట పరమలౌకికముగా నున్నది. నీకు దెలిసి యున్నను దెల్పవలసినయవసరము గల్గిన దని యొక భావము. నీకు దెలిసియున్నను నేనై తెల్పెద నని యింకొక భావము నిందు గలవు. 'నీ వెఱుంగు దైనను జెప్పెద వినుము' అని కృష్ణు డనినాడు. ఇందలి 'వినుము అనుమాట పోషక్కగా నున్నది. ఆపై మాట కొకవిశిష్టసమర్థత నాపాదించుచున్నది. ఇంద్రప్రస్థంబున ఘం

డి పాండవాగ్రజుండు నీకుం బెంపునుం బేరునుం జేయుఁగోరి' అనునది మేల్మిస్థాన మొందినధర్మజుఁడు లోకక్షేమమును గూర్చువా డని యర్థ మిచ్చుచు కౌరవులు పాండవుల నిలువెడలనంపుడ ప్రారంభించుకొని రాజసూయాంతమువఱకైన విషయములనెల్ల నెదుట నిలుపుచున్నది. ఇందు కౌరవుల చెడునడత లున్నవి, పాండవులవృద్ధిపరంపర యున్నది. ఇట్లుగా నీమాటచే పరిస్థితులను బహుముఖములుగా గృష్ణు డెదుట నుంచి పలుకువా డగుచున్నాడు. కౌరవు లెట్టియూహవారైనను, వారెటు లాపరించినను పాండవాగ్రజుండు ధృతరాష్ట్రునకు బెంపుపేరు చేయుటకై ఘనకార్య మాచరించియున్నా రనుచు దాని నిట్లుగా వివరించినాడు.

చ॥ మద మడఁగించి భూపతి సమాజమునెల్లను నిన్ను గొల్వఁ జే
యుదు నని పూని దిగ్విజయ మున్నతి జేసి మహావిభూతితో
మది మదినుండ నీసుతుఁడు మంత్రులు సౌబలుజూద మార్చి నం
పద గొని యంతపోవక సభన్ ద్రుపదాత్మజ భంగపెట్టరే,

పాండవులు వారు బాగుపడి లోకముతీరును జక్కఁజేసి వృద్ధి నొంది రని కృష్ణుఁ డిందు వెల్లడించినాడు. సంకటములను దీర్చికొని లోకసంకటమును బాపి ప్రభావ మొందినపాండవులు లోకము నదుపాజ్ఞలకు గొనివచ్చి మహావిభూతితో విలసిల్లి రని పలికినాడు. ఆమాడిన రాజలోకమునకు, ధృతరాష్ట్రునకు బుద్ధి గఱప వచ్చియున్నకృష్ణుఁడు కోరి యిట్టి సత్యరూప మగుధర్మమును బ్రకటించినాడు. 'మద మడగించి భూపతిసమాజము నెల్లను నిన్నుగొల్వఁజేయుదునని పూని దిగ్విజయ మున్నతిజేసి మహావిభూతితో మదిమది నుండ' ఇది పాండవప్రవృత్తినంతయు నెదుట నుంచుచున్నది. పాండవులు వంశగౌరవమును నిలుపుచు లోకము నదుపాజ్ఞలకు గొనివచ్చి ధృతరాష్ట్రునిపెద్దరికము ప్రపంచమంతయు సాగునట్లు చేసిరి. అద్దానిని గౌరవులు పాడునకుం

దెచ్చిరి. మద మడగిన యారాజులు మరల తలయెత్తనట్లు చేసిరి. లోకోన్నత మైనపనిగావించి తండ్రికి బెంపు బేరు గల్గించి మహావిభూతితో పాండవులుమదిమది నుండిరి. అది చూచి మదిమది నుండలేని కౌరవులు రచ్చకెక్కిరి. రాజులను రచ్చ కెక్కించిరి. లోకోన్నతిని పాండవు లుండగా లోకాతీతకార్యమునకు గౌరవు లొడిగట్టినారు. కృష్ణు డీయభిప్రాయము నెల్ల క్రోడీకరించి పలికి యిందుకు నిదర్శనముగా జూదమును ద్రౌపదీభంగమును జేర్కొనినాడు. ఈపద్యముముందు భాగము పాండవులు మహోన్నతిని వెల్లడించుచున్నది. చివరి భాగము కౌరవులయనాద్యదుర్నీతిని వ్యక్తీకరించుచున్నది. కౌరవుల దుర్నయమును,అందలి లోకవిధ్వంసమును జూపి చెప్పి యదియెల్ల ధృతరాష్ట్రునియుపేక్షయే యని తగువిధమున నిరూపించువాడగుచు గృష్ణు డిట్లు పలికెను.

ఉ॥ దానికి నీ వొడంబడితి ధర్మజు డంతయు జూచి సత్యముం
బూని వృకోదరార్జునులు బొంగులుగా బెడచేత గన్న నీ
రూనగ నొత్తుకొంచు జని యుగ్రవనంబున దుఃఖమగ్నుడై
దీనత నుండి పూన్కి-దగదీర్చియు గూడి మనంగ గోరెడిన్.

'దానికి నీ వొడంబడితి ధర్మజుడంతయు జూచి' ఈ మాటలు ధృతరాష్ట్రునిపరిస్థితిని, ధర్మజునిపరిస్థితిని తూచినట్లుగా జూపుచున్నవి. ధృతరాష్ట్రు డిష్టపడెను అని కాని, అనిష్టమొందెను అనికాని కాక (మొగమాట మొందెను లేక కోరిప్రవర్తించెను. అని స్పష్టముకానట్టి రీతిగా) 'దానికి నీ వొడంబడితి'వని కృష్ణుడు పలుకుట గమనింపదగినది వెంటనే 'ధర్మజు డంతయు జూచి' అని పలికినాడు. పరిస్థితినంతయు యథాస్థితిని బరిగ్రహించినధర్మజుడు ప్రవర్తించినరీతి నిట్లుగా నుడివినాడు. కృష్ణు డిట్లు వారినిద్దఱను (ధృతరాష్ట్రుని, ధర్మజుని) సరిజూపి పిమ్మట ధర్మజునిసత్యమహిమ నెల్ల వెల్లడింప జేయుచు బ్రసంగించినాడు.

'సత్యముం బూనివృకోదరార్జునులు బొంగులుగా జెడచేత గన్న నీ రూనగ నోర్తుగొంచు జని' అనునవి కరుణకదిం యెంతటిస్థానమో పైల్ల డించుచున్నవి. జగత్సారభూతులు వృకోదరార్జును లాజగదేకవీరులు బొంగులగుటకు, జగన్నాథుడు ధర్మజుడు కడకంట మానిలిసంపద లీను వాడు. కంటినీ రోర్తుకొనుటను బల్కి కృష్ణు డది లోకాసహ్యావిషయ ముగా జూపినాడు. ఇచ్చోట నాధర్మరాజు చూపినపెద్దసహనమును, ఉదారమును గృష్ణుడు విశేషించి యిట్లనినాడు. 'ఉగ్రిసనంబున దుఃఖ మగ్నుడై దీనతనుండి పూన్కి దగ దీర్చియు గూడి మనంగ గోరెడిన్' అనినాడు. ధర్మజునం దున్న పెద్దవిశేష మే యది. దానినే కృష్ణు డిపుడు నిండుసభలో బలికి ధృతరాష్ట్రుని ఉపేక్షచే నెంతయో చెడిపోయి యున్నదుర్ఘటకార్యము నిప్పటికి ధర్మజుడు తన నిండైనపరివర్తనమున జక్కంజేయువాడుగనే యున్నాడని ధ్వనింపజేసినాడు.

కం. తను దాన పోలుగా కే మనవచ్చు నజాతశత్రు నతిశాంతతయున్
వినయము గౌరవమును నే జనపతులకు గలవు చెపుమ సౌజన్యనిధీ

ఈమాటలు విస్తృతార్థములుగా నున్నవి. లోకవిద్రోహము నకు గడంగురాజు లందఱపైని దెబ్బదీయునదిగా నున్నది. 'తను దాన బోలు' అనుధర్మజునిప్రశంస. 'సౌజన్యనిధీ' అను ధృతరాష్ట్రిసంబోధ నము కార్యనిదానమందనువర్తించుచున్నవి.

కం. ఏ నింతాడితి నీసం తానం బిరు దెఱగునకు హితము గోరి భవ
త్సూనునిమతి యతిలోభము మానిచి పాండవుల దెమ్ము మనుజాధీశా

కృష్ణుడు తనకు, ధృతరాష్ట్రిన కేర్పడియున్న యుభయబాధ్య తల నిందు సూచించువాడై 'ఏ నింతాడితిని' అనినాడు. ఇంత విస్త రించి పలికితిని. ఇంతగా జెప్పవలసినది చెప్పితిని యనురెండర్థముల నిందు ధ్వనింపజేసినాడు. కృష్ణుడు తన బాధ్యతను దెల్పి ధృతరాష్ట్రుని బాధ్యతనుగూడ దెల్పుచు దుర్యోధనునిమతి యతిలోభము మాన్ప మనినాడు. 'మానిచి' అనునది దుర్యోధనునియతిలోభమునుబడగొట్టియే

ప్రవర్తింపుము అని సూచించుచున్నది. అది యిరు దెఱగులకు హితమని నాడు చివరగా 'పాండవుల దెమ్ము' అనినాడు. 'పాండవులకు రాజ్యము పాలుచేయుము' అనికాక, 'పాండవులను బిలిపింపుము' అనికాక 'పాండవులను దెమ్ము' అనిపలుకుట పరమయోగ్యముగానున్నది. వారు నీవారే నీవు వారివాడవే యని నిలువదీసి పలికినట్లగుచున్నది. కాగా నీకూడి యున్నవారే పెరవారు, పాండవులను దెచ్చువాడవయిన దుర్యోధనుని లోభము, రాజులమదము తీఱిపోగల దని ధ్వనింపజేసినాడు. కృష్ణుడు చివరగా నిట్లు పలికినాడు.

ఉ. వారలు శాంతశూరులు భవచ్చరణంబులు గొల్వబూని యు
న్నా రటుగాక మీ కది మనంబున కప్రియమేని నింతకుం
బోరికి వచ్చుచుండుదురు భూవర రెండు తెఱంగులందు నీ
కారయ బథ్య మేది యగు నవ్విధ మేర్పడ నిశ్చయింపుమా.

'పాండవులు శాంతశూరులు' అని పలికి కృష్ణు డాశాంతశూరత్వమునే చక్కగా నిందు వివరించినాడు. పరమసౌజన్యులగు బాండవుల దెప్పుడు నొకేయభిప్రాయము. ధృతరాష్ట్రుని చరణములు గొల్చుట పోరికివచ్చుట రెండును పాండవులు పూనియున్నారు. ధృతరాష్ట్రుని నిశ్చయము దెలిపినపిమ్మట పాండవప్రవృత్తి తెల్లముకాగలదు. కృష్ణు డిట్లుగా బాండవులయోగ్యతను, వారికార్యాచరణమును వెల్లడించి 'ఈరెండుదెఱంగులందు పథ్య మేదియో యది యేర్పడ నిశ్చయింపుమా' అని ధృతరాష్ట్రునితో జక్కగా బలికినాడు.

నీలవేదుల నాటనేరవు నెమ్మల జూడ
గోరుజాడ దలిర్ప గొంతసేపు
హరిణశాబక విలోలాయతేక్షణముల
వింతలు గనురీతి గొంతసేపు

గాలధూపన సేయుచు గాము డపుడు
ముందరికి లజ్జ వెనుకకు మొనసి తిగియ
జెలిమికత్తియ లిరువంక జేరికొలువ
వచ్చె విభు డున్న యావరివలని కతివ. 100

క॥ వచ్చియు జెచ్చెర గదలక
యచ్చిగురుంబోణి మరునియరదముక్రియ దా
నచ్చట నిలిచిన సకియలు
మచ్చికతో నృపవరేణ్యు మందిరమునకున్. 101

క॥ తెచ్చి నరపాలుముందర
నచ్చిలుకలకొలికి నుంచి రతివలు కడకన్
బచ్చనివిలుకా డిద్దర
హెచ్చరిక యొనర్చి దూపు లేయుచు నంతన్. 102

సీ॥ నాగవల్లీదళానయనము గావింతు
నని బయలెక్క గయ్యాళి యొకతె
చిలుకల కాహారము లొసంగవలె నని
యటిగి మెల్లన నీరజాక్షి యొకతె
న న్నేలబిలచెద నలినాక్షి యిదె వత్తు
బద పద మని వేగ బడతి యొకతె
తన కొక్కపని గల దని విన్నవించి నే
ర్పున జారె నెలమితో బాలతి యొకతె

నర్మసఖులు దమమనమ్మున లజ్జాభ
రమ్ము లేటపడగ రభసగతిని
జరిగి రట్లు వికచసరసీరుహాక్షి ల
జ్జానాథ యయ్యె జకితగతిని. 103

చ॥ అభిమతలీలతో గిసలయంబులశయ్యకు దార్చి భర్త య
య్యిభనిభయాన నాస్యమొగి నెత్తకయున్నవిధంబు జూచి మో
హాభరము గన్పడంగ బరిహాసము సేయుచు బల్కరింపుచున్
రభసవినోదలీల లలరం బ్రమదాంబుధి దేలు నయ్యెడన్. 104

క॥ వెడ వెడచూపుల గను నడ,
దడ బడ జను బెనగి శయ్యఁదార్చిన యెడలన్
జిడిముడిపడి విభుకౌగిట
బడి వెడలు లతాంగి ముగ్ధభావాన్విత యై. 105

గీ॥ పలుకరించిన బలుకక బలిమి నలుము
కొనిన జిక్కక బ్రతికూలతను నటించు
నంబుజానన విభున కత్యంతకామ
దోహదసుఖంబె జేసె సంతోష మొదవ. 106

చ॥ కినుక యొకింత బూని గిలిగింతలు మాని నిజేశ్వరుండు వం
చనగనుమూయుచో నిది నిజంబగునో యిక పల్కరింతునో
యని కనువిచ్చి జూచు విభు డంత నెఱింగి దరస్మితంబులో
గనుగొన గన్నుమూయు గలకంఠి తటిచ్చలనంబునై వడిన్. 107

వ॥ మఱియును. 108

శా॥ నీవీబంధవిమోచనంబునకు నెంతే నాభిదేశంబుపై
జైవేయం దమకింపుచున్నపతియుచ్చైర్వృల్ విలోకించి ల
జ్జావిర్భావము దోప దత్కరము ద్రోయన్ సాత్వికస్ఫూర్తిగా
నావేశం బ్రతిసేయగా నెఱుగలేదయ్యెం గళ స్త్రీవియై. 109

క॥ అక్షతరదనచ్ఛదనా
లక్షితనఖరాంకరతికళాకేళికి బ
ద్మాక్షి రెయొడంబడె దాని త
రాక్షుద్రరతోద్యమంబు లవి గాకునికిన్. 110

సీ॥ మొనసి గాఢోపగూహన మొనరించిన
బెదరుచూపులతోడ నె దగియుండు
నధరామృతాస్వాదనాసక్తి గెమ్మోవి
మొనపంటనొక్కిన మోము వంచు
జనుదోయిపై నఖాంచలరేఖ లలరింప
బూనిన నొకవింతబూమె నెగపు
నీవిపై కేవతో జై వేయ నపుడ మి
క్కిలి పెనుగక కొంత యలుకసేయు

గీ॥ సగము మదనుండు వ్రీడయు సగము దన్ను
జట్టిగాగొన్నవిభునియిచ్చనె మెలంగు
మొదలిపైవులు మాని యమ్ముద్దరాలు
మధ్యమాలీల నెరపు సామాగ్రితోడ. 111

చ॥ అదయ కచగ్రహంబు లధరాధరబింబరదక్షతంబులుం
బొదల గుచద్వయీకలితభూరినఖాంకము లుల్లసిల్లగా
మదనకళారహస్యములు మాటికి నంటుచు దృప్తి జెందక
మ్మదవతితో రమించె నృపమౌళి మనోహరలీల నయ్యెడన్॥ 112

క॥ అయ్యిరువు రిట్లు మారుని
కయ్యం బొనరించి యలసి కడువేడుకతో
శయ్యపయి నిదుర జెందిరి
అయ్యెడల బ్రభాతసమయ మయ్యెగ్ వేగన్॥ 113

సీ॥ కెందమ్మిరేకుల గేరుకన్నులమీద
నిద్దురకొంచిత రాణించి యుండ
విడెపుచేతలకెంపు విడె సొంపు గలమోవి
పై రదక్షతములు బయలుపడగ
జిటులుగందంబుతో జన్నారిపాలిండ్లు
నఖరాంకములసమున్నతి వహింప
జెదరి ముంగురులు నెన్నుదురుపై దిగజార
వదలినకీల్గంటి వన్నె యొసగ

గీ॥ ముక్కు నెమ్మొగ మొకవింతసొబగు దెలుప
జిక్కువడి తారహారముల్ జిందులాడ
బ్రాణవిభుకోర్కె దీర్చి వైభవముతోడ
బడతి యోవరిలో బయల్వెడలి నిలిచె॥ 114

శా॥ వందివ్రాతము లందు జేరి తగుకై వారంబు గావించి యా
నందం బంది విపంచికావళుల బూర్ణగ్రామవిస్ఫూర్తి నిం
పొందం బాడుచు మేలుకొల్పిరి నిజోద్యోగంబు దీపింపగా
గందర్పప్రతిమాను నమ్మనుజలోకస్వామి ధీరాగ్రణిన్॥ 115

క॥ ఈకరణి ననుపమాన
శ్రీకలితుం డగుచు నృపతి చిరకీర్తి గనెన్
బ్రాకటముగ నీసత్కృతి
యాకల్పము వెలయు సుకవు లభినందింపన్॥ 116

మ॥ ధనధాన్యాఢ్యనిశాంత శాంతజనసంతానావనానందపా
వనధీవైభవకాంత కాంతవపిభావన్మైజలీలాశ్రయ
ఘనకాంతాజనతాంత తాంతవిమతక్ష్మాపాలమౌళిప్రఘ
ట్టనధారేయపదాంత దాంతగుణకాండప్రాభవాలంకృతా॥ 117

క॥ చండకర తేజ! మహీభృ
న్మండలగణనియ్యగుణసమాజగణధరా
ఖండలతనూజ! నానా
పండితసురభూజ! చతురభాషాభోజా! 118

మాలినీవృత్తము.

సతతవిమతజైత్రా! సజ్జనారామచైత్రా!
వితతగుణపవిత్రా! విద్వదాస్యాబ్జమిత్రా!
చతురనుతచరిత్రా! చంద్రభూకాంతపుత్రా!
భృతసమధికగోత్రా! ప్రీతలక్ష్మీకళత్రా! 119

గద్యము

ఇది శ్రీవక్కలంక చంద్రశేఖరమహాకవిపౌత్ర
భాస్కరసుకవిపుత్రి విద్వజ్జనవిధేయ
వీరభద్రనామధేయ విరచితంబైన
వాసవదత్తాపరిణయం బను
మహాప్రబంధంబునందు
సర్వంబును
బంచమాశ్వాసము

సంపాదకీయము

కవివరులారా !

మే మిదివరలో వ్యాసపత్రిసంఖ్యాపరిమితిని, పద్యసంఖ్యాపరిమితిని సూచించియున్నారము. మఱియు వానిని రచించి పంపవలసిన కాలమునుగూడ నిర్దేశించితిమి. కాని రచయితలు మాసూచనలను పాటించుటలేదు. ఈమాఱుగూడ West Bengal నుండియు Orissa నుండియు నిరువురుకవులు దత్తపదిపూరణము గావించి మిగిలినవారి పూరణములు ముద్రింపఁబడినపిమ్మట చేరునట్లు పంపినారు. వీనిని ముద్రింపవలసిన వీలుగాని బాధ్యతగాని లేకున్నను కవిగౌరవము బాహిరించుటకై సంపాదకీయమును సంక్షిప్తపఱచి యాక్రింద ముద్రణము గావించుచుంటిమి - ఇటుమీఁదట సకాలమున మీరచనలను బంపగోరుచుంటిమి.

దత్తపదులు

శ్రీ కార్త్తికేయ; ఆంధ్రసాహితీపరిచారసభ, West Bengal.

(అ)చ. రణమును గోరికాదె - కురురాజశిఖామణి పాడిదప్పి స
ద్గుణములవోవ్రు, లిద్ధచరితుల్, జయభారతసత్యకీర్త్తనా
చణముఖులైన పాండవుల 1* సంధివచోవళిఁ ద్రోసిపుచ్చి ప్రాం
గణమునఁ జిచ్చువెట్టికొనె! గర్వము పర్వమె యెట్టివారికేన్ ?

(ఆ)చ. ననవిలుకాని పూములికి నాటులఁ దూటులువడ్డ తీవమే
సన జనియించి, తమ్మిమెద నాడులలోఁ బ్రవహించి, సుందరా
ననమునఁ బ్రస్ఫురించి జని నల్లడలం బ్రసరించి, జీవకా
ననము దహించుమోహదహనప్రళయార్చికిఁ జిక్కె- రాధయున్

శ్రీ బి. యస్. మూర్తి, B. A., C.T., ఖురదారోడ్డు, Orissa.

(అ) భారతార్థము —

చ. ననవిలుకానిమార్గణగణమ్ముల కోపగలేకులూచి కా
ననసరసీతటంబున ధనంజయుఁ డొంటిగ నుంటచే బిరా
న ననువుకాని గొంచు జని 2*నిల్పి నిజాంగణమందు గూర్మిలో
ననగి పెనంగ, రాగరస నాయిక చైవులు చిత్రమెన్నగన్.

రామాయణార్థము —

చ. నన కెనయైనమేనుగల నాతిని సీతను జెట్టబట్టి త
న్ననయము నోలగించెడినిజానుజు లక్ష్మణుతోడ గూడి కా
ననముల కేగి రాఘవుఁ డు నంతర మాదశకంఠు నొంచి పె
న్ననల బరీక్షఁ జేకొనె ధరాత్మజ, నవ్విధి దాట శక్యమే!

భాగవతార్థము —

చ. ననముఖవాసనల్ మలయు నర్మిలి కేళివనమ్ములో రమ
న్ననగుతరిన్ గజేంద్రుఁ డొక నక్రముబారికి జిక్కి సుర్కి కా
ననమున నార్తనాదము నొనర్పగ నూకొని తత్తరించి క్రొ
న్ననవిలుకానితండ్రి చనె నాగముబెంపు దలంపు బెంపగన్.

1* సంధిదోషము

2* యతిభంగము

సంపాదకుఁడు

కవిమూర్ధన్య శాకరపర్తి కృష్ణశాస్త్రి

సంపాదకసహాయులు

సరసకవితావతంస. శిష్ట్లా బాలకోటీశ్వరరావు

శ్రీ సూర్యరాయాంధ్ర నిఘంటువు

* 1	సంపుటము	15-0
* 2	,,	15-0
3	,,	15-0
4	,,	15-0
5	,,	15-0
6	,,	15-0
7	,,	15-0

* పునర్ముద్రితములు గానున్నవి.

Note:-7వ సంపుటములో ననుబంధము (శ, ష, స, హ)లు ముద్రి
మగుచున్నవి.

ప్రతులకు:

ఆంధ్ర సాహిత్య పరిషత్తు (రిజిష్టర్డు)

రామారావుపేట

కాకినాడ

తూర్పుగోదావరిజిల్లా.

Edited by K. Krishnasastry, Published by Andhra Sahitya Parishat and Printed by J. Bhaskara Rao at Republic Press Main Road, Kakinada.